




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక








సంపుటి: 3 సంచిక: 135, పేజీలు - 08

శనివారం, ఆగష్టు 5, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# కేసీఆర్ సర్కార్‌కు గవర్నర్ షాక్

## - ఆర్టీసీ బిల్లుపై సమయం కావాలన్న తమిళిసై



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం బిల్లుపై తెలంగాణ రాజ్ భవన్ అధికారులు స్పందించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 2న మధ్యాహ్నం 3.30కి ఆర్టీసీ బిల్లు రాజ్‌భవన్‌కు వచ్చిందని తెలిపారు. అయితే ఈ బిల్లుపై లీగల్ ఒపీనియన్ తీసుకోడానికి కొంత సమయం పడుతుందన్నారు. లీగల్ ఒపీనియన్ తర్వాతే బిల్లును గవర్నర్ పరిశీలిస్తారని పేర్కొన్నారు. అందుకు కొంత టైం పడుతుందని రాజ్ భవన్ అధికారులు చెప్పుకొచ్చారు.

**- రాజ్‌భవన్ ముట్టడి యోచన**

ఇదిలా ఉంటే గవర్నర్ ఆర్టీసీ బిల్లుకు ఆమోదం తెలపని నేపథ్యంలో ఛలో రాజ్‌భవన్‌కు పిలుపు ఇవ్వాలని కార్మికులు ఆలోచిస్తున్నారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలను రద్దు చేసిన నేపథ్యంలో పాత సంఘం నాయకులు దీనిపై చర్చిస్తున్నారు. సంఘంగా పిలుపునిస్తే తర్వాత తలెత్తే పరిణామాలతో ఇబ్బంది పడాల్సి వస్తుందని, కేసులు పెడితే విలీనం సంగతి ఏమో కానీ, ఉద్యోగానికి ఎసరు వస్తుందని భావిస్తున్నట్లు సమాచాం. అయితే దీనిపై ఇవాళ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాజ్‌భవన్ నుంచి ఈ బిల్లుపై రిప్లయ్ రావడంతో కార్మిక సంఘాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

**24 గంటల్లో కావాలట**

గవర్నర్‌కు రాజ్యాంగపరంగా అధికారాలు ఉన్నాయి. నోట్‌ను, బిల్లును తిప్పి పంపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది. ఈ విషయం తెలిసి కూడా

6లో

# రాహుల్‌కు బిగ్ రిలీఫ్

## - మోదీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యల కేసులో ఊరట
## - రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మోదీ ఇంటి పేరుపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో ఆయనకు సూరత్ కోర్టు ఇచ్చిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ కేసులో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. మోదీ ఇంటి పేరుపై చేసిన ఈ కేసులో తాను నిర్దోషినని, తనకు విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలని రాహుల్ గాంధీ సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గరిష్ఠ శిక్ష విధించేందుకు ట్రయల్ జడ్జి ఎటువంటి కారణం చెప్పలేదని ఈ క్రమంలోనే రాహుల్ గాంధీని దోషిగా తేలుస్తూ ఇచ్చిన తీర్పును నిలిపేయాలని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి తరహా వ్యాఖ్యలు మంచివి కావని గుర్తు చేసిన సుప్రీంకోర్టు ప్రజాజీవితంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అందరూ కోరుకుంటారని ధర్మాసనం పేర్కొంది. మోదీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యల కేసులో తాను నిర్దోషిని అని తనకు

6లో

# ఆప్కాబ్ సేవలు
## మరింతగా విస్తరిస్తున్నాయి

- ఆప్కాబ్ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగన్
- బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన సీఎం
- ఆప్కాబ్ 60 ఏళ్ల ప్రయాణంలో రైతులకు అండగా నిలిచింది
- సహకార వ్యవస్థను బలోపేతం చేసింది వైఎస్సార్ అని వ్యాఖ్య



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ సీఎం జగన్ శుక్రవారం విజయవాడలో పర్యటించారు. నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఏపీ సహకార బ్యాంక్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జగన్ కి మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు,

6లో

### పంట నష్టపరిహారంపై
# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

## - విపక్షాలకు ఫ్యూజులు ఎగిరిపోయాయన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వరద నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారని వరద నష్టంపై సరైన ఆధారాలు లేకుండా కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ అసెంబ్లిలో మాట్లాడారు. రాష్ట్రంలో సంభవించిన వరదలపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. పంట నష్టం కోసమే రూ. 1500 కోట్లు విడుదల చేయాలని కానీ మంత్రి వర్గంలో ఐదు వందల కోట్లు మాత్రమే విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న మంత్రి కేటీఆర్ వరద నష్టం అంచానను శ్రీధర్ బాబు ఎలా చెబుతారని ప్రశ్నించారు. వరద నష్టంపై గాలి మాటలు మాట్లాడొద్దు వరి పంటలో రెండు

6లో

# ఢిల్లీలో వార్ రూమ్ - తెలంగాణలో నేతల యుద్ధం

## - బీజేపీ టార్గెట్ ఫిక్స్ అయినట్లేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీలో రెండు రకాల నేతలుంటారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా సీనియర్ నేతలుగా చెలామణి అవుతూ ఉంటారు. పెద్దపెద్ద పదవులు కూడా పొందుతూంటారు. కానీ ఈ సారి అలాంటి చాన్స్ ఎవరికీ ఇవ్వకూడదని బీజేపీ హైకమాండ్ నిర్ణయించుకుంది. ఈ సారి సీనియర్లు అందరూ బరిలోకి దిగేలా ప్లాన్ చేస్తోంది. ఇందు కోసం నియోజకవర్గాల చాయిస్ కూడా వారికే ఇచ్చిందన్న ప్రచారం జరుగుతోంది.

**అసెంబ్లీ బరిలో అగ్రనేతలు**

బీజేపీలో పెద్ద పదవుల్లో ఉన్న తెలంగాణ నేతలంతా అసెంబ్లీ బరిలోకి దిగనున్నారు. కేంద్ర మంత్రి అయినా సరే, ఎంపీలు అయినా సరే జాతీయ స్థాయిలో ఏ హోదాలో ఉన్నవారైనా సరే అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాల్సిందేనంటూ అమిత్ షా దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 75 టార్గెట్‌ను బీజేపీ పెట్టుకుంది. గెలిచే అవకాశమున్న 75 స్థానాలను గుర్తించడంతోపాటు 50 మంది కీలక నేతలను గుర్తించి ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని హైకమాండ్ ఆదేశించింది.

బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొనేందుకు రాజకీయం ఎలా చేయాలి.. ప్రజలకు ఎలా చేరువ కావాలో ఓ ప్రత్యేకమైన టీమ్ బీజేపీ కోసం పని చేస్తోంది. తెలంగాణ బీజేపీ ఆపరేషన్స్ అన్నీ ఇకపె

6లో

# భేటీ వెనుక మతలబేంటీ.?

- ప్రధాని మోదీతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ
- మోదీని తిట్టిపోస్తున్న సమయంలో భేటీ కావటంపై చర్చ
- అసహనం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓవైపు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీం కోర్టులో ఊరట లభించటంతో దేశంలోని కాంగ్రెస్ శ్రేణులు సంతోషంలో మునిగిపోతున్నారు. అంతేనా సుప్రీం నిర్ణయంతో మోదీ కుట్రకు చెక్ పడిందంటూ తిట్టిపోస్తుంటే మరోవైపు భువనగిరి ఎంపీ, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లో ఇదే చర్చనీయాంశంగా మారింది.

6లో

# ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా పనిచేయలేను

## - హైకోర్టులోనే జడ్జి రిజైన్

- మరో రెండేళ్ల పదవీ కాలం ఉండగా రాజీనామా
- జడ్జి ప్రకటనతో షాక్ అయిన సిబ్బంది
- ఆత్మగౌరవాన్ని చంపుకుని పనిచేయలేనని వెల్లడి





**ముంబై (ప్రశ్న న్యూస్)** "నేను నా ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా పనిచేయలేను" అంటూ ఓ హైకోర్టు జడ్జి అప్పటికప్పుడే రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. దీంతో ఆ సమయంలో కోర్టులో ఉన్న పోలీసులు, లాయర్లు, నిందితులు, న్యాయ సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అసలు ఏం జరుగుతుందో తెలియక ఒక్క క్షణం అలాగే నిలబడిపోయి ఉన్నారు. అప్పటివరకు వేర్వేరు కేసుల్లో వాదనలు వింటూ వాయిదాలు, ఉత్తర్వులు, తీర్పులు ప్రకటించిన ఆ హైకోర్టు న్యాయమూర్తి ఒక్కసారిగా రిజైన్ విషయం చెప్పడం అక్కడ ఉన్న వారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆయనే బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ జడ్జి జస్టిస్ రోహిత్ డియో. ఈ విషయాన్ని ఆ సమయంలో అక్కడే ఉన్న మరో లాయర్ వెల్లడించారు. ఇంతకీ ఏం జరిగిందంటే. అది నాగ్‌పుర్‌లో ఉన్న బాంబే హైకోర్టు బెంచ్. కోర్టు హాలులో జడ్జి జస్టిస్

6లో

# మార్గదర్శి కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

## - తెలంగాణ హైకోర్టులోకి బంతి



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఏపీలో తీవ్ర సంచలనం రేపుతున్న మార్గదర్శి చిట్స్ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ ఏపీ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుల బదిలీపై తుది విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ వ్యవహారాన్ని తెలంగాణ హైకోర్టే విచారిస్తుందని స్పష్టం చేసింది. మార్గదర్శి చిట్స్ పై నమోదైన కేసుల్ని తెలంగాణ హైకోర్టు నుంచి ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ అవసరం లేదని సుప్రీంకోర్టు ఇవాళ తేల్చిచెప్పింది. విచారణపై ఇప్పటికే తాము నిర్ణయం తీసుకున్నందున మరోసారి దీనిపై విచారణ అవసరం లేదని తెలిపింది. మరోవైపు మార్గదర్శి చిట్స్ ఛైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజా కిరణ్ పై కఠిన చర్యలు తీసుకోవద్దన్న

6లో

# చంద్రబాబు పర్యటన రక్తసిక్తం

## - పుంగనూరులో రణరంగం

**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** చిత్తూరు జిల్లా పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ప్రాజెక్టుల పర్యటన కోసం పుంగనూరు వస్తున్న చంద్రబాబును అడ్డుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పలు చోట్ల దాడులకు దిగారు. మొదట అంగళ్లు గ్రామం వద్ద చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు వచ్చినవారిపై దాడులకు పాల్పడ్డారు. ఆ తర్వాత చంద్రబాబు కాన్వాయ్.. పుంగనూరు వైపు వస్తున్న సమయంలో మరోసారి దాడులకు దిగారు. చంద్రబాబుపై రాళ్ల వర్షం కురిపించారు.

6లో



# పవన్ నోట ముందస్తు ఎన్నికల మాట

## - సంకేతాలు కనిపిస్తాయన్న జనసేనాని



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇది ఎన్నికల సంవత్సరంలా కనిపిస్తోంది, ఏపీలో తాజాగా జరుగుతున్న పరిణామాలు గమనిస్తే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముందస్తు ఎన్నికల సంకేతాలను పార్టీ నేతలు దృష్టిలో పెట్టుకోవాలని నడుచుకోవాలన్నారు. రాజకీయ పార్టీ పెట్టడం అంత ఈజీ కాదని, ఒకవేళ పార్టీ స్థాపించినా రన్ చేయడం తేలిక కాదన్నారు. బెదిరింపులకు భయపడకుండా తనకు మద్దతుగా నిలిచిన వారికి, పార్టీకి అండగా నిలిచిన వారికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ 10 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాం అని, విలువలు పాటించే వ్యక్తులు రాజకీయాల్లోకి రాకూడదని, అలాంటి పరిస్థితులు కల్పించాలని అధికార వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇందుకు వైజాగ్ లో తన పర్యటనను గుర్తుచేశారు. చిత్తూరు, శ్రీకాళహస్తిలో గొడవలు అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు.

6లో

### బందిపోట్ల రాష్ట్ర సమితి
# అధ్యక్షుడిగా ఆ దమ్ముందా?

- ఎన్నికల కుంభకర్ణుడు కేసీఆర్ కు అసెంబ్లీ అంటే భయమెందుకని ప్రశ్న
- అసెంబ్లీ సెషన్స్‌లోను దొరగారు జనాలకు కనిపించరా? అని ఎద్దేవా
- అసెంబ్లీ సమావేశాల గడువును పెంచాలని డిమాండ్
- ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని నిలదీత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల కుంభకర్ణుడు చంద్రశేఖర రావుకు అసెంబ్లీ అంటే ఎందుకు అంత భయమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రజా సమస్యల మీద చర్చించే దమ్ము లేదా? కేవలం మూడు రోజులు అసెంబ్లీ నిర్వహించి, మీడియాలో మురిపించి తప్పించుకుందామని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు గడీల్లోంచి బయటకు వచ్చిన దొరగారు.. అసెంబ్లీ సెషన్స్‌లోనూ జనాలకు కనిపించడా?

6లో

# మైనార్టీలకు లక్ష సహాయంపై స్పష్టత ఇచ్చేది ఎవరు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్**




భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు పదేళ్లలో గుర్తుకురాని ముస్లిం మైనార్టీలు త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నాయి అని ముస్లిం మైనార్టీల ఓట్లను దండుకునే ప్రయత్నంలో భాగంగానే లోన్ల హడావుడి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను జీవో 78 పేరుతో మోసం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జీవోలో స్పష్టంగా పాయింట్ నెంబర్ 2 గైడ్ లైన్స్ లో చెప్తున్నారు ఫస్ట్ అప్లికేషన్స్ ఉట్టి క్రిస్టియన్ మైనార్టీలకే మరి ముస్లింల రెండు లక్షల పదహారువేల పెండింగ్ అప్లికేషన్స్ ఉన్నాయి. మరి అందరికీ ఇస్తున్నారా, ఎన్ని రోజుల్లో ఇస్తారు, ఎంత ఇస్తారు అనేది స్పష్టత లేదు మరి పాత రెండు లక్షల 16 వేల అప్లికేషన్స్ ఉన్నాయి ఆ అప్లికేషన్స్ రద్దు చేస్తారా అన్నది తెలియని పరిస్థితి. వీటిపై రాష్ట్ర మైనార్టీ మినిస్టర్ కొప్పుల ఈశ్వర్ ఎక్కడ ఉన్నారు ముందుకు రావాలి పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రుణాలు ఇస్తామని ఉట్టి కల్లి బోల్లి మాటలు చెప్తే మీ మాటలను నమ్మి ముస్లింలు అయోమయంగా ఏం చేయాలో అర్థం కాక మీసేవ లలో ఆన్లైన్లో అప్లై చేసుకోవటానికి, జిల్లా మైనార్టీ అధికారులను కలవటానికి మొదలగు వాటికై ఒక్కొక్కళ్ళు వెయ్యి రూపాయలు నుండి 1500 వరకు ఖర్చు చేసుకుంటున్నారు. ముస్లింలకు తెలియజేసేది ఏమిటంటే జీవో పాత అప్లికేషన్ పెట్టుకున్నా వారికే రుణాలు మంజూరు చేస్తాం అంటున్నారు కానీ ఇంత ఇస్తాము అంత ఇస్తాము అనేది స్పష్టత లేదు, జిల్లా మైనార్టీ అధికారులు స్పష్టం గా తెలియపరచాలి .ఈ జీవో ప్రకారం ఎంతమంది ముస్లింలకు సబ్సిడీ రుణాలు ఇస్తారు అనేది స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఆరిఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాస్వామిక వాదుల విజయం

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**



మెదక్ మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) విచ్ఛిన్నకర శక్తుల నుండి ప్రజాస్వామ్యం విముక్తి పొందడానికి రాహుల్ గాంధీ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రుజువు చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పు పై ఆయన శు క్రవారం నాడు స్పందించారు. ప్రజాస్వామిక విలువలను పాతర వేసే విధంగా మోడీ నిరంకుశ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దాన్ని అడ్డుకునే క్రమంలో రాహుల్ గాంధీని టార్గెట్ చేశారని ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

# నామ ముత్తయ్య ట్రస్ట్ ఔదార్యం

**ఎంపీ నామ ఆదేశాలతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాలతో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో శు క్రవారం ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు , పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ మాచినేని రవి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు రసూల్, టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ , జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, భూపతి రమేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గాదె లింగయ్య, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరావు, భూపతి శ్రీనివాసరావు , మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్ , నాయకులు గుగులోతు రమేష్, పోశం హనుమంతరావు , మల్లెం వెంకటేశ్వర్లు , జానకి రాములు ,నరుకుల్ల శరత్, కిక్కర్ల వెంకన్న ,దాసరి వెంకటేష్, కళ్యాణపు శంకర్, సయ్యద్ గఫార్మియా, ఆటో యూనియన్ అధ్యక్షులు జహీర్, పిచ్చయ్య , వెంకటేశ్వర్లు, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# తాజా ఫుడ్స్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల గుల్మోహర్ పార్క్ నల్లగండ్ల ఎక్స్ రోడ్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన తాజా ఫుడ్స్ టిఫిన్ సెంటర్ ను ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం కార్పొరేటర్ పప్రదమంగా స్వహస్తాలతో కొనుగోలు చేసి నిర్వాహకులను సంతోషపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ ను పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గం ఎంచుకొని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తండు నర్సింహా గౌడ్ కు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీధర్ యాదవ్, వెంకట్ రమణ,తండు సైదులు గౌడ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, పిల్లి యాదగిరి, నర్సింహా, తిరుమల చారీ, ప్రభాకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు చూపు కంటే మందు చూపే ఎక్కువ

**- మద్యంపై ఉన్న మక్కువ విద్య, వైద్యంపై లేదాయే**

**బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణా రాష్ట్రములో పేదలకు విద్య, వైద్యం అందకుండా పోతుందని మద్యం మాత్రం ఇరవై నాలుగు అందుబాటులో ఉంటుందని దేశానికి తెలంగాణా రోల్ మోడల్ అంటే ఇదేనా అని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. తెలంగాణాలో బిఆరెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి ఆదాయమే లక్ష్యంగా గల్లీకో గొలుసు దుకాణం పెట్టి మద్యం అమ్మించి ముఖ్యమంత్రి సొమ్ము చేసుకుంటున్నాడని అన్నారు.వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికెషన్స్ ఇవ్వడం లేదుగాని మూడు నెలల ముందే మద్యం నోటిఫికేషన్ ఇవ్వడం విడ్డురంగా ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొలది మద్యం టెండర్ల ద్వారా వచ్చే ఆదాయంతో రైతు రుణమాఫీ, రైతు బందు, బీసీ బందు, మైనారిటీ బందు లాంటి పథకాలు నామమాత్రంగ ఇచ్చి మల్లి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారని కానీ కెసిఆర్ ను తెలంగాణా ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. గతంలో హుజురాబాద్ ఉపఎన్నికల్లో ఇచ్చిన దళితబందు హామీ అటకెక్కిందని మునుగోడు ఉపఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా పది లక్షల ఫింఛన్లు మంజూరు చేస్తున్నామని నమ్మబలికి కేవలం ఆరు లక్షలు మాత్రమే మంజూరు చేసి అర్హత పత్రాల పంపిణిని పండుగలా చేసి ఒక్క మునుగోడులో ఒక నెల తొమ్మిది వేల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. గత సంవత్సరం మన ఊరు మన బడి కార్యక్రమానికి 1000 కోట్లు బడ్జెట్ లో కేటాయించి కేవలం 300 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమాకుర్చలేని స్థితిలో తెలంగాణా ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. పాఠశాలలు ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్న ఇంతవరకు పూర్తి స్థాయిలో విద్యార్థులకు పుస్తకాలు బట్టలు పంపిణి జరుగలేదన్నారు. మద్యం నోటిఫికేషన్ మూడు నెలల ముందే ఇచ్చినట్లు పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ఎందుకు అందజేయలేదని దీనిని బట్టి తెలంగాణా ప్రభుత్వం మద్యానికి ప్రాధాన్యత విద్య, వైద్యానికి ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విద్య, వైద్య ఆరోగ్య శాఖల్లో ఉన్నారు ఖాళీలను భర్తీ చేసి ప్రజా సంక్షేమానికి పాటు పడాలని హితవు పలికారు.

# 22 సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆదర్శప్రాయంగా నిలిచింది

**- అధికారం ఉన్నా లేకున్నా సమాజ సేవ చేయడమే ఏకైక లక్ష్యం బిక్షపతి యాదవ్ రవికుమార్ యాదవ్**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకోవడమే మా ట్రస్ట్ యొక్క ఉద్దేశం అని తెలుపుతూ మదీనాగూడ, మక్త మహబూబ్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, వినోద్ రావు, యాదగిరి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, మహేష్ యాదవ్, సత్యనారాయణ, యూసుఫ్, రవి గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, అశోక్ గౌడ్ ,ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, మల్లేష్, రమేష్ శ్రీనివాస్ ,శివరాజ్, రవి ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, అశోక్, రాము, శివరాజ్, బాబు, ముఖేష్, శివారెడ్డి, కృష్ణ, వరప్రసాద్, కోటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నగరంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా కాలనీలలో పండ్లు,పూలు, కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులు వర్షంలో తడుస్తూనే వ్యాపారాలు దీంతో చిరు వ్యాపారుల కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్,రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద గొడుగులను ప్రత్యేకంగా తయారు చేయించి కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్,మసీదు బండ పలు కాలనీలలో వ్యాపారస్తులకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు.అడగకుండానే తమ అవసరానికి ఉపయోగపడే గొడుగులను ఇచ్చినందుకు రఘునాథ్ కి చెరువు వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేసారు. రఘునాథ్ ఫౌండేషన్,యూత్ కెన్ లీడ్ సభ్యులు ధర్మ,జీవన్ కుమార్,శ్రీకాంత్ నాయక్, వినోద్ రెడ్డీ, ప్రసాద్,అఖిల్,గోపి ముదిరాజ్,శశి,ఆజాం,రాజు, పవన్,ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ చేశారు.

# ప్రభుత్వ విప్ గాంధీ నీ కలిసి ధన్యవాదాలు

**తెలియచేసిన కాపు సంఘాల ప్రతినిధులు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాపు సంక్షేమ సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి హైటెక్ సిటీ దగ్గరలో 6.35 ఎకరాల స్థలం కేటాయించిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తూ ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియచేసిన కాపు సంఘాల ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు మిర్యాల రాఘవరావు, జనరల్ సెక్రెటరీ కె ఎస్ ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ దాసరి రంగారావు, కూకట్పల్లి కాపు సంఘం ప్రెసిడెంట్ భరత్ కుమార్ ,భగవాన్,బసల శ్రీనివాస్, ఆనంద్ రావు ,బుట్టు రాంబాబు, వాసు నాయుడు, ఎదుర్ల సుబ్బారావు, ఆదిమూలం ,త్రినాధ రావు, కృష్ణ ,ఆర్జేఎన్ ప్రసాద్, వీరభద్ర రావు ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పని చేయడం అదృష్టం

**- ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు**

**- కోటి 50 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల కేంద్రంలో ఒక కోటి 50 లక్షల రూపాయల నాడు నేడు నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ... పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఒక మనిషి సంతోషంగా ఉండడానికి పది బాగాల్లో తొమ్మిది బాగాలు ఆరోగ్యంగా ఉండడం మీద అదారపడి ఉంటుందని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్డు పైన 3,300 వ్యాధులకు చికిత్స అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే పేద ప్రజలకు ఆరోగ్య సిబ్బంది వారికి వైద్య సేవలను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో యూనియన్



వాజేడు (ప్రశ్న న్యూస్ ) ఈరోజు వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గొర్ల రమేష్ ని పేరు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బచ్చు నాగరాజు మరియు వైస్ ప్రెసిడెంట్ కృష్ణ బాబు, సత్తిబాబు రాంబాబు రాము మరియు ఆటో యూనియన్ సభ్యులు అందరు కలిసి ఎస్సై గొర్ల రమేష్ ని కలవడం జరిగింది తదుపరి ఎస్సై రమేష్ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ఆటోలో అధిక సంఖ్యలో ప్యాసింజర్ లని ఎక్కించవద్దని మరియు ఓవర్ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు వారికి తగు జాగ్రత్తలు చెప్పినారు అందుకు ఆటో యూనియన్ సంఘం హర్షవ్యక్తం చేసినారు

# కండ్ల కలకల పై అవగాహన కాలేజీ, హాస్టల్స్ లో మందులు పంపిణీ



వాజేడు (ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా వాజేడు మండలంలోని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఇంటర్మీడియట్ కాలేజీ, కేజీబీవీ మినీ గురుకులం హాస్టలలో ఈ మధ్యకాలంలో కండ్ల కలకలు వేగంగా వ్యాప్తి చెందడంతో దీనిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు తగు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. కండ్ల కలకలు ఉన్నవారికి ఐ డ్రాప్స్ పారాసిటు మాల్ టాబ్లెట్స్ సిట్రజిన్ టాబ్లెట్స్ ను వైద్య అధికారి అందజేయడం జరిగింది. ముందు జాగ్రత్తగా మందులను కాలేజీలలో స్కూళ్లలో మరియు హాస్టల్స్ లో అందజేయడం జరిగింది గ్రామాలలో వైద్య సిబ్బంది సర్వే చేసి కండ్ల కలకల క తో బాధపడుతున్న వారిని గుర్తించి రోజు వారి రిపోర్ట్ ని పి హెచ్ సి కి పంపించాలని గ్రామాలలో సిబ్బంది వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించి ఏ సమస్య వచ్చినా వారిని తక్షణమే వైద్యశాలకు పంపాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి కొమరం మహేందర్. కాలేజీ ప్రిన్సిపాల్ హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి. ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సంపాదకీయం

# విపక్షాలకు అసలైన పరీక్ష

ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ఐక్యతారాగాన్ని వినిపిస్తున్న ప్రతిపక్షాలు మొదటి పరీక్ష సిద్ధంగా ఉంది. ప్రతిపక్షాల ఐక్యత నేతి బీరలో నెయ్యి మాదిరే అంటూ ఎద్దేవా చేస్తున్న అధికార కూటమికి తమ బలం ఏంటో నిరూపించే అవకాశం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు (గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ) ప్రతిపక్షాల ఐక్యతకు తొలి పరీక్ష పెడుతోంది. పెద్దల సభలో తగినంత సంఖ్యాబలం లేని అధికార కూటమిని ఆత్మరక్షణలో పడేయడమే కాదు, బిల్లును ఓడించి చెక్ పెట్టే అవకాశం కూడా లేకపోలేదు. మొత్తంగా బిల్లు పాసైనా, ఓడిపోయినా.. తన సమస్యను లోకం సమస్యగా మార్చిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాత్రం రాజకీయ చతురతకు, తెలివితేటలకు ఉదాహరణగా నిలిచారు.దేశ రాజధాని ఢిల్లీ నగరం పూర్తిస్థాయి రాష్ట్రం కాదు. అలాగని పూర్తిగా కేంద్ర పాలిత ప్రాంతం కూడా కాదు. అసెంబ్లీ ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంగా చెప్పవచ్చు. ఢిల్లీలో శాంతిభద్రతలు సహా మరికొన్ని అంశాలపై పెత్తనం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికే ఉంటుంది. కొన్ని పాలనాపరమైన విషయాలకు మాత్రమే ఢిల్లీ ప్రభుత్వానికి ఉంటుంది. ఢిల్లీ ప్రభుత్వానికి అధిపతిగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లెఫ్టినెంట్ గవర్నర్ అధికారం చెలాయిస్తూ ఉంటారు. ఈ అధికార విభజనకు సంబంధించిన అన్ని అంశాలు "గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ చట్టంలో పొందుపరిచి ఉన్నాయి. అధికార విభజన విషయంలో సందిగ్ధత ఉన్న ప్రతి సందర్భంలో కేంద్రం ఈ చట్టాన్ని సవరించుకుంటూ వెళ్తోంది. తాజాగా ఢిల్లీ ప్రభుత్వంలో ఉన్నతాధికారుల బదిలీల విషయంలో ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య విభేధాలు తలెత్తాయి. చివరకు ఈ అంశం భారత సర్వోన్నత న్యాయస్థానానికి చేరుకుంది. ఇందులో రాజ్యాంగపరమైన అంశాలు కూడా ముడిపడి ఉన్నందున రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ జరిపింది. చివరకు ఈ ఏడాది మే నెలలో తీర్పునిస్తూ.. ఉన్నతాధికారుల నియామకాల నిర్ణయాధికారం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికే.. అంటే ఢిల్లీ సర్కారుకే ఉంటుందని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉండదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది మే 11న తీర్పు వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన రోజుల వ్యవధిలోనే, అంటే మే 19న కేంద్రం ఉన్నతాధికారుల నియామక, బదిలీ అధికారాలను లెఫ్టినెంట్ గవర్నర్‌కు కట్టబెడుతూ ఢిల్లీ సర్వీసెస్ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఏ ఆర్డినెన్సునైనా 6 నెలల్లోగా పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్ట రూపం తీసుకురావాల్సి ఉంటుంది కాబట్టి.. ఈ వర్షాకాల సమావేశాల్లో కేంద్రం బిల్లు తీసుకొచ్చింది. మంగళవారం కేంద్ర హోంమంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టడం ద్వారా దానికి చట్ట రూపం తీసుకొచ్చే ప్రయత్నం మొదలైంది.చట్టంలో తీసుకొచ్చిన మార్పులు, చేర్పులు, సవరణలు పెద్దవేమీ కాదు. లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాన్ని నిర్వచించే చోట "లెఫ్టినెంట్ గవర్నర్ విచక్షణ మేరకు నడచుకోవాలి అనే పదం ఉన్న చోట "లెఫ్టినెంట్ గవర్నర్ పూర్తి విచక్షణ మేరకే వ్యవహరించాలి అనే పదాన్ని చేర్చారు. దాంతో మొత్తం అర్థమే మారిపోతోంది. 2023 మే 19న తీసుకొచ్చిన ఆర్డినెన్సుతో పోల్చితే ఇది లెఫ్టినెంట్ గవర్నర్‌కు మరిన్ని ఎక్కువ అధికారాలు కల్పిస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ద్వారా ఏర్పాటైన ఏదైనా బోర్డు లేదా కమిషన్‌కు ఆఫీస్ బేరర్లు, సభ్యులు లేదా అధిపతులను నియమించే అధికారం కూడా లెఫ్టినెంట్ గవర్నర్ చేతికి రానుంది. బిల్లు ఆమోదం పొందినట్లయితే, ఢిల్లీ మహిళా కమిషన్, ఢిల్లీ జల్ బోర్డు లేదా ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (డీఈఆర్సీ) వంటి సంస్థల అధిపతుల నియామకాన్ని కూడా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ద్వారా తెచ్చుకున్న అధికారాలను లాగేసుకుంటున్న ఈ ఆర్డినెన్సును పాలక ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ బిల్లు పూర్తిగా అప్రజాస్వామికం, చట్ట విరుద్ధం అంటూ వ్యాఖ్యానిస్తోంది. ఈ బిల్లు ఢిల్లీ ప్రజలపై దాడి అని, న్యాయవ్యవస్థను అవమానించడమే కాకుండా సమాఖ్య వ్యవస్థకు ముప్పు ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి దానిని ఓడించాలని కోరుతూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఏకంగా వివిధ రాష్ట్రాలు పర్యటించి మరీ ఆయా రాష్ట్రాల్లో పార్టీలు, పాలకుల మద్దతు కోరారు. కేజ్రీవాల్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించినవారిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కూడా ఉన్నారు. బిల్లును ప్రవేశపెట్టిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తన చర్యను సమర్థించుకుంటోంది. ఢిల్లీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికి తీస్తున్న విజిలెన్స్ విభాగ అధిపతులను ఢిల్లీ ప్రభుత్వం బదిలీ చేస్తోందని, తద్వారా తమ అవినీతి, అక్రమాలు బయటకు రాకుండా చేస్తోందని కేంద్రం చెబుతోంది. ఈ పరిస్థితుల్లో ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలపై అధికారం లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లో ఉండడమే ఉత్తమమని పేర్కొంటోంది.వాస్తవానికి ఈ బిల్లు రాజకీయంగా బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య నెలకొన్న విభేధాల నుంచి పుట్టింది. బిల్లు పాసవ్వాలంటే తగినంత సంఖ్యాబలం కావాలి. లోక్‌సభలో బీజేపీకి తిరుగులేని మెజారిటీ ఉంది కాబట్టి పాసవ్వడం అక్కడ అసలు సమస్యే కాదు. కానీ చిక్కంతా పెద్దల సభగా చెప్పుకునే రాజ్యసభలోనే. అక్కడ బిల్లును సొంత బలంతో అడ్డుకునే సత్తా ఆమ్ ఆద్మీ పార్టీకి లేదు. మొత్తం 245 మంది సభ్యుల రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం కేవలం 10 మాత్రమే. బీజేపీ బలం 93. కానీ బిల్లు పార్లమెంటు ముందుకొచ్చాక సమస్య ఆప్-బీజేపీది మాత్రమే కాదు. రాజ్యసభలో ప్రాతినిథ్యం కలిగిన ప్రతి పార్టీ తన వైఖరిని చాటుకునే అవకాశం ఉంటుంది. బీజేపీ సొంత బలం 93 కాగా మిత్రపక్షాలు, నామినేటెడ్ సభ్యులతో కలుపుకుంటే అధికారపక్షం బలం 111కు చేరుకుంటుంది. బిల్లు పాస్ అవ్వాలంటే కావాల్సిన మొత్తం సభలో హాజరైనవారిలో సగం కంటే కనీసం ఒక్క ఓటైనా ఎక్కువ రావాలి. 245లో 7 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అంటే మిగిలింది 238 మంది. ఓటు వేసే సమయానికి మొత్తం అందరూ సభలోనే ఉన్నారనుకుంటే.. 119 మ్యాజిక్ ఫిగర్ అవుతుంది. అంటే 120 ఓట్లు బిల్లుకు అనుకూలంగా ఉంటే పాసవుతుంది. అధికార కూటమి 111 మందితో 9 ఓట్ల దూరంలో ఆగిపోయింది.ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ మొత్తానికి ఈ అంశాన్ని యావద్దేశ సమస్యగా మార్చి ప్రతిపక్ష కూటమి మద్దతు కూడగట్టగలిగారు.

ఈ మధ్యనే 26 పార్టీలతో ఎ.ఔ.ఆ.ఎ.ం పేరుతో ఏర్పడ్డ కూటమి మొత్తం సంఖ్యాబలం రాజ్యసభలో 99. అందులో 33 మంది కాంగ్రెస్, 13 మంది తృణమూల్ కాంగ్రెస్, చెరో 10 మంది డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులున్నారు. అధికార-ప్రతిపక్ష కూటములతో సంబంధం లేని తటస్థ రాజకీయ పార్టీలు సైతం రాజ్యసభలో ఉన్నాయి. వాటి సంఖ్యాబలం 28. అందులో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ)కి చెరో 9 మంది సభ్యులున్నారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు 7, తెలుగుదేశం, జనతాదళ్ (సెక్యులర్), బహుజన్ సమాజ్ పార్టీలకు తలా ఒక సభ్యుడు సభలో ఉన్నారు. అయితే తటస్థ పార్టీల్లో బీజేడీ, వైఎస్సార్సీపీలు తమ వైఖరి ముందే ప్రకటించాయి.

రెండు పార్టీలూ బిల్లుకు సానుకూలంగా ఓటేస్తామని చెప్పాయి. అంటే బిల్లుకు సానుకూలంగా ఎన్డీఏ కూటమి 111 ఓట్లకు తోడు బీజేడీ (9), వైఎస్సార్సీపీ (9) ఓట్లను కలిపితే మొత్తం సంఖ్య 129కి చేరుకుంది. తెలుగుదేశం, జేడీ(ఎస్)లు కూడా సమర్థించే అవకాశం లేకపోలేదు. ఈ లెక్కన బిల్లు పాస్ చేసేందుకు తగినంత సంఖ్యాబలం అధికార కూటమి సంపాదించుకున్నట్టే. ఒకవేళ ఈ తటస్థ పార్టీలను ప్రతిపక్ష కూటమి తమ వైపు తిప్పుకుని ఉంటే ఫలితం మరోలా ఉండేది. బిల్లు నెగ్గుతుంటా, ఓడిపోతుందా అన్న సంగతి కాసేపు పక్కనపెడితే.. కానీ అసలు ఇండియా కూటమిలో ఉన్న పార్టీల మొత్తం ఓట్లు 99 పూర్తిగా ఒకవైపుకే పడితే ఐక్యత పరీక్షలో పాసైనట్టే.

# డెంగ్యూ నుంచి త్వరగా బయటపడేసే ఈ ఫుడ్ ఐటమ్స్ మీకు తెలుసా..?





ప్రతి ఏడాది భారీ సంఖ్యలో జనం డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..



**1. కొబ్బరి నీళ్లు :** డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. బొప్పడి ఆకుల రసం** బొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి బొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ బొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు** మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.



**4. కివీ ఫ్రూట్** డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు :** వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి.

## యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షనా..?

### జీవనశైలి మార్పులతో నిరోధించుకో..!



మూత్రనాళంలోని ఏదైనా ప్రాంతంలోకి హానికరమైన బ్యాక్టీరియా ప్రవేశించినప్పుడు యూరినరీ ఇన్ఫెక్షన్ గురవుతుంటారు. మహిళల్లో ఈ సమస్య సర్వసాధారణంగా కనిపిస్తుంటుంది. ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో పొత్తి కడుపులో మంట, మూత్రం రంగు మారటం, వెంటవెంటనే మూత్రానికి వెళ్ళటం వంటి లక్షణాలు కనపడతాయి. వెన్నెముక, పొత్తికడుపు కింది భాగంలో నొప్పి కనిపిస్తుంది. పరిశుభ్రత లోపించడం అనేది ప్రధాన కారణమైనప్పటికీ యాంటీ బయోటిక్స్ అధికంగా వాడటం, మూత్రపిండంలో రాళ్లు వంటి వాటితో కూడా యూటీఐ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా యూటీఐ సమస్యను నిరోధించవచ్చునని సెలవిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ సమస్యను ఎదుర్కొంటున్నవారి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఎక్కువ మొత్తంలో నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి బ్యాక్టీరియాకు తక్కువ అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. అలాగే ట్రాక్ట్‌లో బ్యాక్టీరియా ఉండకుండా ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు పంపుతుంది. అందుకని రోజులో కనీసం మూడు లీటర్లకు తక్కువ కాకుండా ద్రవాలు తీసుకోవాలి. కొబ్బరి నీరు మరీ మంచిది. బియ్యం నీరు ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించేందుకు సాయపడుతుంది. యూటీఐ సమస్యతో బాధపడుతున్న వారు హై ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవడంపై దృష్టిసారించాలి. అధిక ఫైబర్ ఫుడ్స్ సహజంగా మూత్రాశయం, మూత్రనాళాలను శుభ్రపరుస్తుంది. తద్వారా యూటీఐ సమస్యను నిరోధించుకోవచ్చు. అలాగే మలబద్ధకం సమస్యను కూడా నివారించుకోవడంలో సాయపడతాయి. నిత్యం దాదాపు 25 గ్రాముల ఫైబర్ కలిగిన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు, చిక్కుళ్లు తినడం అలవాటు చేసుకోవాలి. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం ద్వారా యూటీఐ సహా అనేక రకాల ఆరోగ్య పరిస్థితులను నివారించుకోవచ్చు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం ద్వారా యూటీఐ ప్రమాదాన్ని తగ్గించేందుకు సాధారణ వ్యాయామాల్ని ఎంచుకోవాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగిన సందర్భాల్లో ఈ సమస్య కూడా పెరుగుతుంది. క్రమం తప్పకుండా చేసే వ్యాయామాలతో మూత్రాశయం బలపడి మూత్ర విసర్జన చేసే సమయాన్ని తగ్గిస్తుంది. కొన్ని రకాల ఆహారాలు, పానీయాలు మూత్రనాళానికి చికాకు కలిగిస్తుంటాయి. ఇవి కూడా యూటీఐకి కారణమవుతుంటాయి.

యూటీఐని ప్రేరేపించే ఆహారాలు, పానీయాలను దూరం పెట్టడం చాలా మంచిది. ముఖ్యంగా మసాలా ఆహారాలు, సిట్రస్ పండ్లు, కెఫిన్, బీర్, రెడ్ వైన్, ఇతర ఆల్కహాల్ పానీయాలను దూరం పెట్టాలి.

## వయసు పెరుగుతున్న కొద్దీ పీరియడ్స్‌లో మార్పులు.. ఇలా కనిపెట్టండి




మహిళల్లో పీరియడ్స్ రావడం సహజం. ఈ పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తే అది వారి ఆరోగ్యాన్ని సూచిస్తుందని చెప్పాలి. అయితే, పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం, ఆలస్యం అవడానికి చాలా కారణాలుంటాయి. మహిళల వయసు పెరుగుతున్న కొద్దీ రుతుస్రావ చక్రంలో మార్పులు కనిపిస్తుంటాయి. వయసు పెరిగాక పీరియడ్స్ క్రమబద్ధతలో మార్పు కనిపిస్తూ ఉంటుంది. రక్తస్రావం క్రమరహితంగా కావడం, ఎక్కువ రోజుల పాటు రక్తస్రావం జరుగడం వంటి వాటిని గుర్తించి అర్థం చేసుకునేందుకు పీరియడ్స్‌ను ట్రాక్ చేస్తుండాలి.చాలా మంది మహిళలు పెండ్లి తర్వాత ఎంతో కొంత లావెక్కుతుంటారు. ఇది వారి రుతుక్రమాన్ని ప్రభావితం చేస్తుంది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఎక్కువగా ఉన్నవారిలో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అయినప్పటికీ, అధిక బీఎంఐ హైపోథాలమస్-పిట్యూటరీ-ఒవారియన్ (హెచ్‌పీఓ) ఆక్సిస్ కార్యాచరణను ప్రభావితం చేస్తుందని సూచించడానికి ఆధారాలు కూడా ఉన్నాయి. అండాల విడుదలకు సహకరించే ఫోలికల్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్రావం కోసం ఈ ఆక్సిస్ బాధ్యత వహిస్తుంది.స్ట్రెస్ హార్మోన్స్ పెద్ద వారిలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసాల్‌ను శరీరం అధిక స్థాయిలో ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఇది పీరియడ్స్ నడిచే విధానాన్ని శాశ్వతంగా మార్చవచ్చు. కొన్నిసార్లు తేలికపాటి నుంచి తీవ్రమైన తిమ్మిర్లు, భారీ రక్తస్రావం లేదా రెండింటికి కూడా కారణంగా నిలుస్తుంది. ఒత్తిడి హార్మోన్లు నిలిచిపోగానే ఈ సమస్యలు కూడా తగ్గిపోతుంటాయి. అయితే ఈ లక్షణాలను స్థిరంగా, ఎక్కువ కాలం పాటు అనుభవిస్తున్నట్లయితే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. స్ట్రెస్ హార్మోన్స్ పీరియడ్ బ్లడ్ నాణ్యతను కూడా ప్రభావితం చేస్తాయి. అధిక కార్టిసాల్ స్థాయిలు రక్తం మరింత జిగటగా మారేందుకు సహకరించవచ్చు. ఫలితంగా రక్తం సిరల్లో సులభంగా ప్రవహించదు. ప్రతి నెల క్రమం తప్పకుండా అండం ఉత్పత్తి జరుగనిపక్షంలో గర్భం పొందలేరు. అదే వయసు మహిళల్లో అండాశయాలు అండాల ఉత్పత్తికి సిద్ధమయ్యేందుకు తీసుకునే సమయం తగ్గిపోతుంది. అండాల ఉత్పత్తి క్రమం తప్పకుండా మిస్ అయితే పీరియడ్స్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఓవేరియన్ రిజర్వ్ అనేది స్త్రీ తన అండాశయంలో నిల్వ చేసిన గుడ్ల సంఖ్యను సూచిస్తుంది. అండాశయ నిల్వలు ఎక్కువగా ఉన్న స్త్రీలలో పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. గర్భాశయ ద్రవం ద్వారా ఈత కొట్టే స్పెర్మ్ ఫలదీకరణ బిందువుల కోసం వెతుకుతాయి. గర్భాశయంలో స్పెర్మ్, గుడ్డు కలిసి ఫలదీకరణం చెందడం ద్వారా పిండం తయారవుతుంది. అయితే మహిళ వయసు పెరిగాక ఇలా జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. అంటే.. అండాశయాలు గుడ్లను ఉత్పత్తి చేస్తూనే ఉంటాయి, కానీ అవి ఫలదీకరణం చేయడానికి సరిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నమాట. అండాల ఉత్పత్తి తదుపరి కాలానికి మధ్య ఉండే సమయమే లూటియల్ దశ. ఈ దశ చివరిలో అండాశయం ప్రొజెస్టెరాన్‌ను విడుదల చేస్తుంది.

ఇది గర్భాశయ గోడను చిక్కగా చేయడమే కాకుండా గర్భాశయాన్ని గర్భధారణ కోసం సిద్ధం చేస్తుంది. షార్ట్ లూటియల్ ఫేజ్ అంటే పీరియడ్స్ సైకిల్ చివరలో గర్భాశయ గోడలో ఎక్కువ రక్తం ఉందని అర్థం. ఇది అసాధారణమైన తిమ్మిర్లను కలిగిస్తుంది. పెద్ద వయసు వారిలో షార్ట్ లూటియల్ దశ వంటి మార్పులను గుర్తించవచ్చు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా ఎక్కువ నొప్పి లేదా క్రమరహిత రక్తస్రావం కలిగిన సందర్భాల్లో వైద్యనిపుణులను సంప్రదించేందుకు వీలు చిక్కుతుంది.

# ఎపి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

- సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్మోహన్ రెడ్డి
- పేదలకు అండగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర ఉన్నంతకాలం జగనన్న పేరు పదిలం
- ప్రజల సంక్షేమాన్నే నమ్ముకున్న జగనన్న ప్రభుత్వం
- రానున్నది సిఎం జగనన్న పాలనే
- సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి
- రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడడం పక్కా
- రెండవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని జగనన్నకు రావడం ఖాయం..
- చరిత్ర ఉన్నంతకాలం జగనన్న పేరు పదిలం
- మళ్లీ జగనన్నను సీఎం గా చేసుకుందాం..
- 98శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం దే..
- వైఎస్ఆర్సిపి ఐ టి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడి శ్రీనివాసులు రెడ్డి



ఓజిలి (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచానికి, దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని వైసిపి యువ నాయకులు వైఎస్ఆర్సిపి ఐ టి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడి శ్రీనివాసులు రెడ్డిఅన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్ని ఏకమైన ప్రజల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వాన్ని ఓడించలేరని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని సాక్షాత్తు ప్రపంచ దేశాలు, ఇతర రాష్ట్రాలు సీఎం జగన్ మోహన్ రెడ్డి పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం పనితీరును ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ప్రశంసించడం మీకు గుర్తు లేదా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లడం తగదని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలులో, జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ భారతదేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాల అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమానికి సిఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని చరిత్ర ఉన్నంతకాలం ప్రజల మనసుల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి, పేరు పదిలంగా ఉంటుందని ఆయన అన్నారు. నాలుగేళ్లలోసంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరించి.. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించి.. ప్రజల ఆశీర్వాదం తీసుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మాట తప్పని, మడమ తిప్పని నేతగా, అన్ని వర్గాల వారికి చేరువై, ప్రజల ఆరాధ్యనాయకుడిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి, పేరొందుతున్నారన్నారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు వున్నా ఇచ్చిన హామీలను నాలుగేళ్లలో పాలనా కాలంలో తొంభై ఐదు శాతం కుపైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కు దక్కుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్నను గెలిపించి రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.సిఎం జగనన్న అందిస్తున్న సువర్ణ పాలనకు రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల సీఎం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలని కోరారు. మౌళిక వసతులు,నవరత్నాలు ప్రజలకు అందుతున్న తీరును మహిళలను అగ్రస్థానంలో నిలిచింది అని అన్నారు.దాదాపు 98 శాతం రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వ పథకం తీసుకున్నా.ప్రతి అడుగులోనూ వివక్ష కనిపించేది అని, లంచాలు కనిపించేవి అని. అన్నారు. ఎవరైనా చనిపోతే మిగిలినవారికి పెన్షన్ వచ్చే పరిస్థితి గత ప్రభుత్వంలో చూసిన పరిస్థితులు అనేకంఅని అన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనందిస్తున్నారని ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా చూడటం, లంచాలు, వివక్ష లేకుండా ఇవ్వగలగడం, ఇవ్వన్నీ జగనన్న పరిపాలనలోనే సాధ్యమన్నారు. దాదాపు 90 నుంచి 98 శాతం సమస్యలు ఏ రకమైన వివక్ష, లంచాలు లేకుండా సంతృప్తస్థాయిలో ఇవ్వగలిగితే గ్రామస్థాయిలో ఇవ్వాలనే తపన, తాపత్రయం చూపించగలిగితే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ముఖ్యమంత్రి వినూత్న రీతిలో పథకాలు ప్రవేశపెడుతున్నారని అని అన్నారు. చరిత్రలోఎప్పుడూ జరగని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఈ 4 సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆ రకమైన అడుగులే కనిపిస్తున్నాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం. ప్రతి 2000 జనాభాకు ఒక సచివాలయం, ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ వ్యవస్థ, ఎవరికీ ఏ సమస్య వచ్చినా చెయ్యి పట్టుకొని నడిపించే పరిస్థితి. ప్రస్తుతం ఉందని అన్నారు. ఏకంగా లబ్దిదారుల జాబితాను సోషల్ ఆడిట్ కోసం సచివాలయాల్లో ప్రదర్శించడం, లంచాలకు తావు లేకుండా, వివక్షకు తావులేకుండా ఇవ్వగలిగే గొప్ప వ్యవస్థను గ్రామస్థాయికి తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్మోహనరెడ్డి కే దక్కుతుందని అన్నారు.ఇవే కాకుండా రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, ఆస్పత్రుల్లో వైద్య సేవలు, పిల్లలు చదువుతున్న బడులు, రెవెన్యూ డివిజన్లలో రోజూ కనిపించే సమస్యలు, రాజధానుల వరకు ఇలా ఏది తీసుకున్నా. జగనన్న సూపరిపరిపాలనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా గొప్ప అడుగులు వేస్తున్నారని నాలుగు సంవత్సరాల మన పరిపాలనలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయన్నారు. ఈ మాదిరిగా వ్యవస్థలకు మార్పు తీసుకురావాలని దేశంలో ఎక్కడా జరగని విధంగా, మన రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. దానికి ఇంకా మెరుగులు దిద్దుతూ ఇప్పుడు సరికొత్తగా "జగనన్నకు చెబుదాం" అని ముఖ్యమంత్రి పేరు కూడా జత చేస్తూ ఈ కార్యక్రమం మెరుగ్గా చేయాలనే తపన, తాపత్రయంతో అడుగులు ముందుకువేస్తున్నారని అన్నారు. ఫోన్ కొడితే సీఎంవోకే డైరెక్ట్ గా ఫోన్ ల్యాండ్ అవుతుందని పరిష్కారం ఈ స్థాయిలో చూపించే ఆలోచనలతో అడుగులు జగనన్న వేస్తున్నారని అన్నారు.1902 నంబరు ఫోన్ కొడితే ప్రయత్నం చేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి దృష్టికే వస్తాయన్నారు.

ఫోన్ చేసిన తరువాత సమస్య చెప్పండి. సమస్య చెప్పిన తరువాత మీ అందరికీ ఒక యూనిక్ ఐడీ నంబర్ (యువర్ సర్వీస్ రిఫరెన్స్ ఐడీ నంబర్) ఇవ్వడం జరుగుతుంది. నంబర్కు కూడా అంత గౌరవం ఇస్తూ వైయస్ఆర్ పేరు పెట్టాను. ఆ నంబర్ మీకు ఇచ్చిన తరువాత మీ సమస్యను నా సమస్యగా భావించి దాన్ని ట్రాక్ చేసే కార్యక్రమం చేస్తాం. ఆ సమస్య ఎక్కడుంది.. ఎవరి దగ్గర ఆ ఫైల్ ఆగి ఉంది.. అక్కడి నుంచి ఎక్కడకు వెళ్లాలనే దగ్గర నుంచి అన్నీ కూడా నేరుగా సీఎంవో ట్రాక్ చేస్తుంది.

ప్రతి అడుగులోనూ మీకు కూడా. ఎస్ఎంఎస్ ద్వారా. ద్వారా సమస్య ట్రాక్ చేస్తూ ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా సరే సమస్యను ట్రాక్ చేసి చూడొచ్చన్నారు. ప్రజల ముఖంలో చిరునవ్వు చూసేందుకు, సమస్యకు మెరుగైన పరిష్కారం ఇచ్చేందుకు సమస్య ఏ దశలో ఉందో వివరిస్తూ సమస్య పరిష్కరించేలా దిశగా తీసుకెళ్తారని అన్నారు. మళ్లీ ఫోన్ చేసి మీ ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటారు అని అన్నారు. ఇవన్నీ జగనన్నకు చెబుదాం అనేకార్యక్రమంలో భాగంగా జరుగుతూ వస్తాయి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయం సాధిస్తారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన తెలిపారు.

# నా సొంత జిల్లాలో నన్ను అడ్డుకుందామని చూస్తారా?

- పూతలపట్టులో చంద్రబాబు ఉగ్రరూపం
- వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు అని వెల్లడి
- ఆ పార్టీకి ఆఖరి చాన్స్ అయిపోయిందని స్పష్టీకరణ
- పెద్దిరెడ్డి ఎలా గెలుస్తాడో చూస్తానని హెచ్చరిక
- జగన్ ఇక నీ ఆటలు సాగనివ్వబోమని వ్యాఖ్యలు

చిత్తూరు (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వైసీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు అని, ఆ పార్టీకి ఆఖరి చాన్స్ అయిపోయిందని అన్నారు. వైసీపీ నేతల కాళ్ల కింద భూమి కదులుతోందని, అందుకే తన పర్యటనలకు అడ్డుతగులుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నా సొంత జిల్లాలోనే నన్ను అడ్డుకుందామని చూస్తారా పుంగనూరులో పెద్దిరెడ్డి ఎలా గెలుస్తాడో నేను చూస్తా పెద్దిరెడ్డి ఖబడ్దార్ అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. నాపైనే దాడికి యత్నించి, చిత్తూరు జిల్లా బంద్ కు పిలుపునిస్తారా? అంటూ మండిపడ్డారు. జిల్లా ఎస్పీ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడా లేక పెద్దిరెడ్డికి ఊడిగం చేస్తున్నాడా అని నిలదీశారు. నా పర్యటనను ఆటంకం కలిగించే వారిని అడ్డుకునే బాధ్యత ఎస్పీకి లేదా? ఎస్పీ నాపై దాడి చేయించాలని అనుకుంటున్నాడా? అని ప్రశ్నించారు. ఎన్ఎస్ జీ భద్రత లేకుంటే నాపై కూడా గొడ్డలి వేటు వేసేవారేమో అని అంత తీవ్ర పరిస్థితుల్లోనూ చంద్రబాబు చమత్కరించారు. "నన్ను కట్టడి చేయడం ఈ సైకోల వల్ల కూడా కాదు. 60 లక్షల ఓట్లు మనం తొలగించామంట. జగన్నాటకం ఆడుతున్న ఈ జగన్ గొప్ప నటుడు. కమల్ హాసన్ కూడా ఆయన ముందు



పనికిరాడు. చేసే తప్పులన్నీ ఇతరులపైకి నెట్టి, దృష్టి మరల్చడానికి ప్రయత్నిస్తాడు. ఎలాగో ఇంతవరకు చేశావ్ ఇకమీదట నీ ఆటలు సాగనివ్వం. ప్రజలు తమ ఓట్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఓట్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటుండండి" అని స్పష్టం చేశారు.

# ఐటీ అభివృద్ధిలో హైదరాబాద్ నెంబర్ వన్

- కేసీఆర్ నాయకత్వం వల్లే సాధ్యమయిందన్న కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఐటీ అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని కేటీఆర్ ప్రకటించారు. దేశంలో ఉన్న ఐటీ పురోగతితో పోలిస్తే మన ఐటీ పురోగతి నాలుగు రెట్లు ఎక్కువగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఐటీ ఎగుమతులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో 1987లో మొట్టమొదట ఐటీ టవర్ వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు.. 27 సంవత్సరాల్లో ఐటీ రంగాల్లో రూ. 56 వేల కోట్లు ఐటీ ఎగుమతులు మాత్రమే నని, కానీ గతేడాది తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగంలో రూ. 57,707 ఐటీ ఎగుమతులు సాధించిందని పేర్కొన్నారు. ఇది సమర్థత గల ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. 2022-23లో ఐటీ ఎగుమతులు 31.4 శాతం పెరిగాయని ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయని పేర్కొన్నారు. కొత్త రాష్ట్రం వచ్చాక 6 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయని ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమలను విస్తరిస్తోందన్నారు. ఇప్పటికే చాలా నగరాల్లో ఐటీ కంపెనీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. తెలంగాణలో మతాల పంచాయతీ లేదు, కులాల మధ్య కొట్లాట లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. స్టేబుల్ గవర్నమెంట్ ఏబుల్ లీడర్‌షిప్ వల్లే ఇదంతా సాధ్యం అయిందని విజ్ఞప్తి చేస్తున్నాను. గురుగ్రామ్‌లో ఐటీ పరిశ్రమను నాశనం చేస్తున్నారు. మణిపూర్‌లో తెగల మధ్య కొట్లాట పెట్టారని విమర్శించారు. దేశంలో మొత్తం సృష్టించిన టెక్నాలజీ జాబ్స్‌లో 44 శాతం తెలంగాణవే అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో భూముల రేట్లు బాగా పెరుగుతున్నాయి. ఇవాళ ఎకరం ధర రూ. 100 కోట్లు పలుకుతోంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో విపక్ష సభ్యులు లేకపోవడంపై కేటీఆర్ మండిపడ్డారు. శాసనసభ సమావేశాలు 30 రోజులు జరపాలని బీజేపీ నాయకుడు ఉత్తరం రాశారని కాంగ్రెసోళ్లేమో 20 రోజులు జరపాల్నారు. కానీ ప్రశ్నోత్తరాల సమయంలో మేమందరం ఉన్నాం కానీ కాంగ్రెస్, బీజేపీల నుంచి ఒకరి చొప్పున మాత్రమే సభలో ఉన్నారని విమర్శించారు. దీన్ని బట్టి వీరికి ప్రజల మీద ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుంది. ప్రజల పట్ల వీరికున్న ప్రేమ, అభిమానం తెలుస్తుంది. బయటనేమో డైలాగులు 20 రోజులు కావాలి, 30 రోజులు కావాలి అని. కానీ 30 నిమిషాలు కూర్చొనే ఓపిక లేదు వీళ్లకు. వీళ్లను ప్రజలు కూడా గమనిస్తున్నారు. వీళ్ల సంగతేందో ప్రజలే చూసుకుంటారని



కేటీఆర్ పేర్కొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషన్ల నిరసన



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ విబాగంలో పనిచేస్తోన్న ఉద్యోగులు శుక్రవారం చెపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ల్యాబ్ టెక్నీషియన్లు రాష్ట్రవ్యాప్త నిరసన చేపట్టారు. ఇందులో బాగంగా వినాయక్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆరోగ్యశాఖ ఎన్ హెచ్ ఎం విభాగంలో సుమారు 15 వేల మంది డీఎస్సీ ద్వారా సెలెక్ట్ అయ్యి 22 ఏళ్లుగా ఎటువంటి ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత లేకుండా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనము పి ఆర్ సి పే స్కేల్ వర్తింప చేయాలనీ, కుటుంభసభ్యులకు హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలనీ, ప్రాణనష్టం జరిగిన వారి కుటుంబంలో కారుణ్య నియామకాలకింద ఉద్యోగాన్ని కల్పించాలనీ, మహిళాఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రస్తుతి సెలవులు 180 రోజులు కల్పించాలని కోరారు.

# మంచినీటి సమస్యని పరిష్కరించని అధికారులు

## క్లోరిన్ లేని నీటి సరఫరా

## అందుబాటులో ఉంచని క్లోరిన్ బిల్లలు

మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీఫెల్ కాలనీ పరిధిలో సరఫరా అవుతున్న గోదావరి నీటి రంగు మారడంతో సీఫెల్ కాలనీ అధ్యక్షుడు నీటి పరీక్ష చేయించగా నీటిలో క్లోరిన్ పరిమాణం లేకపోవడంతో, నీరు సరిగ్గా శుద్ధి కావడం లేదని హైదరాబాద్ మహానగర నీటి పారుదల అధికారులకు తెలిపారు. దీనికి అధికారులు స్పందిస్తూ ఒకటి రెండు రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆ నీరు వాడొద్దని అధికారులు కాలనీ వాసులకి సూచించారు. బోరు నీరు అందుబాటులో లేని వారు క్లోరిన్ బిళ్ళలు వేసి వాడుకొన మని సూచించారు. కావలసిన క్లోరిన్ బిళ్ళలు కాలనీ వాసులకి సరఫరా చేస్తామని చెప్పారు. కాని వారం రోజులైనా అధికారులు ఇంతవరకు సమస్యని అధికారులు పరిష్కారం చెయ్యలేకపోయారు, కనీసం క్లోరిన్ బిళ్ళలు కూడా అందుబాటులో ఉంచలేదు. అధికారుల అలసత్వంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీవ్రమైన ప్రజా ఆరోగ్య సమస్యపై అధికారుల అలసత్వం విస్మయానికి గురిచేస్తుంది.



# తండ్రి ఉద్యోగం కోసం హైకోర్టును ఆశ్రయించిన ముత్యాల వరలక్ష్మి



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) హైకోర్టు ఉత్తర్వులను అనుసరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆఫీస్ లో హైకోర్టు ఉత్తర్వులను కమిషనర్ కార్యాలయంలో అందజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోండ్రోన్ పల్లి గిరిబాబు. జిహెచ్ఎంసి సర్కిల్ నెంబర్ 2 ఉప్పల్లో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పని చేస్తున్న ముత్యాల రాజారాం విధుల నిర్వహణలో మరణించారు. జిహెచ్ఎంసి అధికారులకు వారి కూతురికి పరిహారం కింద ఉద్యోగం ఇవ్వాలని రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది, ఆ రిప్రజెంటేషన్ ని రిజెక్ట్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు ఇవ్వడంతో వారి కుమార్తె ముత్యాల వరలక్ష్మి రామంతపూర్ నివాసి హైకోర్టు న్యాయవాది కొండ్రాన్ పల్లీ గిరిబాబు ను కలవడంతో వారు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టులో జీవో ఎంఎస్ నెంబర్ 350 ప్రకారం ఒకే కుమార్తె ఉంటే ఇవ్వచ్చు అని 1999లో ప్రభుత్వం జీవోను విడుదల చేసింది, దాని ఆధారంగా న్యాయమూర్తి పి. మాధవి దేవి బెంచ్ అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది, ఆ ఉత్తర్వులను జిహెచ్ఎంసి కమిషనర్ ఆఫీస్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ తాను వేసిన రిక్విటీషన్ నెంబర్ 17985 ఆఫ్ 2023 ప్రకారం కుటుంబంలో పెద్ద అయినటువంటి తండ్రి చనిపోవడంతో వారి ఇంట్లో ఆడపిల్లలు మాత్రమే సంతానమైన పర్లేదు పరిహారం కింద వారికి ఉద్యోగం ఇవ్వచ్చు అని చెప్పారు.ఇలాంటి సమస్యతో బాధపడుతున్న ఎవరైనా మమ్మల్ని సంప్రదించవచ్చని ఫోన్ నెంబర్ 906343 5330 కు సంప్రదించగలరని గిరిబాబు తెలిపారు.

# కేసీఆర్ సర్కార్‌కు గవర్నర్ షాక్

ప్రభుత్వం సమావేశాల ప్రారంభం రోజు నోట్ పంపి 24 గంటల్లో సంతకం చేసి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఉంది. విలీన ప్రక్రియ అనేది న్యాయపరమైన అంశం. బిల్లు పాస్ అయిన తర్వాత కూడా కార్మికులు ఇబ్బంది పడకుండా ఉండాలి. అందుకోసం లీగల్ ఓపినియన్ తప్పనిసరి. ఈ పరిస్థితిలో 24 గంటల్లో సంతకం చేయాలని రాజ్‌భవన్‌పై కూడా పెత్తనం చెలాయించినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాలుగేళ్ల క్రితం అసంభవం అని, ఇప్పుడు ఓట్ల కోసం నిర్ణయం తీసుకోవడం.. అంతే వేగంగా రాజ్‌భవన్ ఆమోదించాలనడం సబబు కాదని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. హడావుడిగా ఆమోదం తెలిపితే తర్వాత న్యాయాపరమైన చిక్కులు ఎదురవుతాయని అంటున్నారు.

**కావాలనే కాలయాపన** ఇదిలా ఉంటే గవర్నర్ వైఖరిపై ప్రభుత్వం నోట్ విడుదల చేసింది. బిల్లుపై తన అభిప్రాయాన్ని చెప్పకుండా కావాలనే కాలయాపన చేస్తున్నట్లు పేర్కొంది. గవర్నర్ వైఖరీ చూస్తుంటే ప్రభుత్వంపై వ్యతిరేక ధోరణితో మిగతా బిల్లులను ఆపినట్లే ఆర్టీసి బిల్లును కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా ఆపి ఇటు ప్రభుత్వాన్ని, అటు ఆర్టీసీ కార్మికులను ఇబ్బంది పెట్టాలనే దురద్దేశం స్పష్టం అవుతున్నదని తెలిపింది. ఇప్పటికే ఆందోళన కలిగిస్తున్న గవర్నర్ వైఖరి ఆర్టీసీ బిల్లు విషయంలో అనుసరిస్తున్న తాత్సార వైఖరి మరిన్ని బడుగు బలహీన వర్గాలు, పేదలే అధికంగా వున్న ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు మరిన్ని ఇబ్బందులు సృష్టించే ప్రమాదం ఉందని ప్రభుత్వం వివరించింది. ప్రత్యామ్నాయం గురించి సీఎం ఆలోచన చేస్తున్నట్లు కూడా తెలిపింది.

# రాహుల్‌కు బిగ్ రిలీఫ్

విధించిన రెండేళ్ల శిక్షపై స్టే విధించాలని రాహుల్ గాంధీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఇప్పటికే అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసు విచారణను శుక్రవారం చేపట్టింది. రాహుల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పరువు నష్టం దావా వేసిన గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ అసలు ఇంటిపేరు'మోదీ కాదని సింఘ్వీ వాదించారు. ఆయన మోదీ అనే ఇంటిపేరును తర్వాత పెట్టుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్ గాంధీ నేరస్థుడు కాదని బీజేపీ కార్యకర్తలు గతంలోనూ ఆయనపై ఉద్దేశపూర్వకంగా ఎన్నో కేసులు వేసినప్పటికీ ఏ కేసులోనూ శిక్ష పడలేదని సింఘ్వీ కోర్టుకు విన్నవించారు. పార్లమెంటు సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యేందుకు ఇదే చివరి అవకాశమని తెలిపారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కర్ణాటకలో జరిగిన ఓ సభలో మోదీ ఇంటిపేరుపై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ రాహుల్ గాంధీపై క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధించింది. దీంతో ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద రాహుల్‌గాంధీపై అనర్హత వేటు పడగా లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. సూరత్ కోర్టు విధించిన శిక్షపై స్టే విధించాలని గుజరాత్ హైకోర్టుకు చేసుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో శిక్షను సవాలు చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## ఆప్కాబ్ సేవలు మరింతగా విస్తరిస్తున్నాయి

అధికారులు ఘన స్వాగతం పలికారు. తరువాత జగన్ బ్యాంక్ నూతన లోగో , పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. కొత్త బ్రాండ్ సంకల్ప్ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటితో పాటు 13 డీసీసీబీలకు డివిడెంట్ల పంపిణీతో పాటు బ్యాంక్ విజన్ డాక్యుమెంట్స్ ను జగన్ ఆవిష్కరించారు. రాష్ట్ర సహకార రంగం చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని జగన్ అన్నారు. ఆప్కాబ్ 60 ఏళ్ల ప్రయాణంలో ఆప్కాబ్ రైతులకు అండగా నిలబడిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆప్కాబ్ ను నిలబెట్టడంలో కీలక పాత్ర వహించారని కొనియాడారు.భారత రైతు అప్పుల్లోనే పుడతాడు అప్పుల్లోనే బతుకుతాడు చివరికి అప్పుల్లోనే చనిపోతడాని ఓ నానుడి ఉండేదని కానీ బ్యాంకింగ్ వ్యవస్థ రైతులకు దగ్గరకు అడుగులు వేదయంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఆప్కాబ్ రైతులకు ఇస్తున్న చేయూత ఎనలేనిదన్నారు. రైతులకు ఆప్కాబ్ వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. సహకార బ్యాంకులు తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు ఇస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో డిజిటలైజేషన్ తో సేవలు మరింత వేగాన్ని అందుకుంటాయన్నారు. ఆప్కాబ్ సేవలన్నీ మరింతగా విస్తరిస్తున్నాయన్నారు. ఆర్బీకే స్థాయిలోనే రుణాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. దేశ చరిత్రలోనే ఆప్కాబ్ కు మంచి గుర్తింపు ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మార్పులు చూస్తామని తెలిపారు సీఎం జగన్. ఆర్బీకేలు రైతుల చేయి పట్టుకుని నడిపిస్తున్నాయని, ఆర్బీకేలను ఆప్కాబ్ తో అనుసంధానం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కాగా 1963 లో ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ ప్రారంభమైంది. ఆప్కాబ్ పరిధిలో 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 1995 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. ఇక వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక రూ.36,732 కోట్ల టర్నోవర్ సాధించింది ఆప్కాబ్. వైఎస్ జగన్ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ నాలుగేళ్లలో రూ.251 కోట్ల లాభాల్లోకి ఆప్కాబ్ వెళ్లింది. రెండు సార్లు జాతీయ అవార్డులను సాధించింది.

## పంట నష్టపరిహారంపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

రోజులు నీళ్లున్నా నష్టం జరగదని స్పష్టం చేశారు. సోయా, పత్తి పంటలో నీళ్లుంటే నష్టం జరుగుతుంది. ఇదేది ఆలోచించకుండా స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారని శ్రీధర్ బాబుపైమమండిపడ్డారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కేసీఆర్ రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెసోళ్ల ఫ్యూజులు ఎగిరిపోయాయి. దీంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారు. హేతుబద్ధంగా, శాస్త్రీయంగా ఆధారాలు చూపించాలి. రైతులు అందర్నీ గమనిస్తున్నారన్నారు. అయితే తాము చెప్పేది పూర్తిగా వినాలని అధికారపక్షానికి సహనం ఉండాలన్నారు. అదే సమయంలో కేటీఆర్ రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన వారు మాకు నీతులు చెప్పడం సరికాదు. రెండు సార్లు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతుబంధు ప్రవేశపెట్టి 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు.తెలంగాణలోని రైతాంగానికి మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాహాటంగా వ్యాఖ్యానించారని కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో 6 గంటల కరెంట్ ఇచ్చి రైతులను చావగొట్టారు.. అవకాశం ఇస్తే మూడు గంటల కరెంట్ ఇస్తాం. 24 గంటల కరెంట్ ఇచ్చే ప్రసక్తే లేదని వారి అధ్యక్షుడు నిర్ద్వందంగా చెప్పారు. కెమెరాల ముందు చెప్పిండు. శ్రీధర్ బాబు మాకు నీతులు చెప్పే ముందు.. వారి పార్టీ విధానం చెప్పాలని డిమాండ్ చేశారు కేటీఆర్. ఉచిత్ విద్యుత్ అంశంపై ప్రత్యేకంగా చర్చ పెడితే.. సిద్ధమని కాంగ్రె నేతలు స్పష్టం చేశారు. వరద నష్టంపై మాట్లాడకుండా..టాపిక్ ను డైవర్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అసలు ఉచిత విద్యుత్ ప్రారంభించింది కాంగ్రెస్ అని భట్టి విక్రమార్క తెలిపారు. చెక్ డ్యాముల విషయంలో శ్రీధర్ బాబు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో హరీష్ రావు ఖండించారు. తర్వాత మాట్లాడిన కేటీఆర్ రైతుబీమా తెలంగాణలో తప్ప మరెక్కడా అమలు చేయడం లేదు. శాస్త్రీయంగా ఆధారాలుంటేనే మాట్లాడాలి. దుష్ప్రచారం చేయడం సరికాదు. పూర్తి ఆధారాలతో మాట్లాడే సత్తా ప్రభుత్వానికి ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో వార్ రూమ్
# - తెలంగాణలో నేతల యుద్ధం

ఢిల్లీ నుంచే జరిగేలా తెలంగాణ బీజేపీ వార్ రూమ్ ఏర్పాటు చేశారు. అక్కడ్నుంచి వచ్చే ఆదేశాల మేరకే ఇక్కడ పని చేయాల్సి ఉంటుంది.

### ఢిల్లీ మానిటరింగ్.. తెలంగాణ రాజకీయాలు

వ్యూహాలు పన్నడంలో బీజేపకి తిరుగు ఉండదు. గుడ్డి ఎద్దు చేలో పడినట్లుగా రాజకీయాలు అసలు చేయరు. తెలంగాణ పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి విశ్లేషించి బీజేపీ ముందుకు ఎలా రావాలన్న అంశంపై పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఎప్పుడు ఏ అంశంపై స్పందించాలి ఎవరు ప్రెస్ మీట్ పెట్టాలన్న అంశంపై కూడా దిశానిర్దేశం చేస్తారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అమిత్ షా తెలంగాణలో బీజేపీ గెలవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు ఆయన వ్యక్తిగతంగా తెలంగాణను ఓ లక్ష్యంగా పెట్టుకోవడంతో ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. పార్టీలో చేరికల విషయంలోనూ ఆయన ముందు ముందు ప్రత్యేకమైన ఆపరేషన్లు ప్లాన్ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

### తెలంగాణకు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యే

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తున్న బీజేపీ క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన 119 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దింపుతోంది. ఈ నెల 20 నుంచి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఎమ్మెల్యేలు వచ్చి ఆయా నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. నియోజక వర్గాల్లో వాస్తవ పరిస్థితిని నివేదిక ద్వారా బీజేపీ జాతీయ నాయకత్వానికి అందజేయనున్నారు. ఇప్పటికే ఆరెస్సెస్ కు చెందిన టీములు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయి. అలాగే ప్రచారక్‌లూ సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటున్నారు. బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తోందని బయట జరిగే ప్రచారానికి బీజేపీ చేస్తున్న పనులకు పొంతన ఉండదని ఆ పార్టీ నేతలంటున్నారు.

# భేటీ వెనుక మతలబేంటి.?

దేశమంతా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలంతా మోదీని రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగడుతుంటే ఇలాంటి సమయంలో కోమటిరెడ్డి ఆయనతో భేటీ కావటమేంటని కాంగ్రెస్ శ్రేణులు పెదవి విరుస్తున్నారు.అయితే.. శుక్రవారం రోజున ప్రధాని మోదీని కలిసి తెలంగాణలోని పలు అంశాలపై చర్చించారు. అయితే రాష్ట్రంలోని నేషనల్ హైవే-65పై మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేని ఏర్పాటు చేయాలని మోదీని కోరినట్లు కోమటిరెడ్డి తెలిపారు. దాంతో పాటు గురునానక్, శ్రీనిధి వర్సిటీలకు ఎలాంటి గుర్తింపులు లేకున్నా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని, ఈడీ, సీబీఐతో విచారణ జరిపించాలని మోదీని కోరారు. అయితే ప్రధాని మోదీతో కోమటిరెడ్డి భేటీ కావటం ఇది మొదటిసారి కాదు ఇలా పలుమార్లు భేటీ అవుతుంటారు.

అయితే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ ఢిల్లీలో మకాం వేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇదే సమయంలో మోదీని కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. కాగా సమావేశాలు జరుగుతున్న సమయంలో ఢిల్లీలోనే బస చేస్తారు కాబట్టి అదే సమయంలో మోదీని కలిసి తన విజ్ఞప్తులను ఆయన ముందుంచేందుకు ఇదే మంచి సమయమని భావిస్తుంటారు ఎంపీలు. ఇందుకోసం ఎప్పుడో రిక్వెస్ట్ పెట్టుకుంటే ఏదో ఓ రోజు ఏ ఐదు నిమిషాల పాటు అపాయింట్ మెంట్ దొరుకుతుంది. కోమటిరెడ్డి కూడా ఇలా.. ఎప్పుడో రిక్వెస్ట్ పెట్టుకుంటే అనుకోకుండా ఇలా అపాయింట్‌మెంట్ దొరికింది. అయితే ఆయన మోదీని కలిసే ఈరోజునే యాదృశ్చికంగా రాహుల్ గాంధీ పిటిషన్‌పై క్షూడా సుప్రీం నిర్ణయం తెలపటంతో అందరి దృష్టి ఆయన భేటీపైనే పడింది. మొత్తానికి అనుకోకుండా రెండూ ఒకేరోజు కలిసి రావటంతో మొత్తానికి కాంగ్రెస్ శ్రేణుల అసహనాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నమాట. పైగా మోదీతో భేటీ అయిన ఫొటోను సోషల్ మీడియాలో పెట్టటంతో మరింత అసహనానికి గురయ్యారు కార్యకర్తలు. మరికొందరైతే ఈ భేటీ వెనుక ఏదో మతలబుందంటూ వార్తలు కూడా వండేస్తున్నారు. గతంలో వచ్చిన పార్టీ మార్పుల వార్తలకు కొత్త మెరుగులు దిద్ది మళ్లీ ప్రచురించేస్తున్నారు కూడా. మరి అందులో ఎంత నిజముందే వెంకన్నకే ఎరుక.

# మార్గదర్శి కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

తెలంగాణ హైకోర్టు ఆదేశాల్లోనూ జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.మార్గదర్శి చిట్స్ అక్రమాలకు పాల్పడిందంటూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్లపై ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది. అయితే ఈ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇస్తున్న ఆదేశాల నేపథ్యంలో ఈ పిటిషన్లను ఏపీకి బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం కోరింది. అయితే జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేసేందుకు అంగీకరించలేదు. తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత దానిపై అభ్యంతరాలు ఉంటే తమను మరోసారి ఆశ్రయించవచ్చని తెలిపింది. ఇప్పటికే ఏపీలో మార్గదర్శి సంస్థలపై సీఐడీ దాడులు కొనసాగిస్తోంది. సంస్థకు చెందిన పలువురు మేనేజర్లను అరెస్టులు కూడా చేసింది. ఛైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజాకిరణ్ లను హైదరాబాద్ వెళ్లి విచారించింది. అలాగే మార్గదర్శి కస్టమర్లకు కూడా నోటీసులు జారీ చేసింది. మార్గదర్శి చిట్స్ అక్రమాలపై పత్రికల్లోనూ భారీ ప్రకటనలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో మార్గదర్శి కేసులపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లకు ప్రాధాన్యత ఏర్పడింది.

# చంద్రబాబు పర్యటన రక్తసిక్తం

ఎన్ఎస్‌జీ కమెండోలు రాళ్లదాడి నుంచి రక్షణగా నిలబడ్డారు. చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని పెద్ద ఎత్తున వైఎస్ఆర్‌సీపీ నేతలు ప్రకటనలు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. చంద్రబాబు కాన్వాయ్ పై దాడి చేయడమే కాదు రాళ్ల దాడి చేశారు. ఈ సమయంలో పోలీసులు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలను అదుపు చేసే ప్రయత్నం చేయకుండా టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడంతో ఇదే అదనుగా వారంతా విరుచుకుపడినట్లుగా తెలుస్తోంది. వాహనలకు వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు నిప్పు పెట్టారు. ఈ దృశ్యాలన్నీ భీతావహంగా ఉన్నాయి. చంద్రబాబు అంగళ్లు గ్రామానికి రాక ముందు కూడా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పుంగనూరులో రెండు నీటి ప్రాజక్టులపై కోర్టు స్టే తెచ్చి నిలిపివేశారని అభివృద్ధి చేస్తే ఏమాత్రం సహించలేక ఇలాంటి పనులు చేశారని అందుకే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని వైసీపీ కార్యకర్తలు ప్రకటించారు. చంద్రబాబు గో బ్యాక్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్లపై పెద్ద ఎత్తున గుమికూడారారు. పుంగనూరులో ప్రాజెక్టులు నిలిచిపోవడామికి కారణమైన చంద్రబాబును ఎట్టి పరిస్థితులలో ఇక్కడ అడుగుపెట్టినివ్వమని హెచ్చరించారు. పెద్దిరెడ్డి అరాచకాలకు, అవినీతి ప్రతీక ఆ ప్రాజెక్టులు అందుకే అడ్డుకుని రైతులకు న్యాయం చేశామని రైతులకు పరిహారం ఇవ్వకుండా పెద్దిరెడ్డి దోచుకున్నారని మండిపడుతున్నారు.ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకుంటామని వైసీపీనేతలు రోడ్డుపైకి పోలీసులు వారికే వత్తాసు పలుకుతున్నరాని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. వైసీపీ నాయకుల దౌర్జన్యంకు భయపడే పరిస్థితి లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. బంబులతోనే పోరాడిన వ్యక్తి నేను రాళ్ళు వేస్తే భయపడతానా అని ప్రశ్నించారు. ధైర్యం ఉంటే తన ముందుకు రావాలని సవాల్ చేశారు. తాను కూడా నేను చిత్తూరు జిల్లాలోనే పుట్టా.. చిత్తూరు జిల్లాలోనే రాజకీయం చేశానన్నారు. జగన్ లాంటి రాజకీయాలు నేను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. చంద్రబాబు వెళ్లిపోయిన తర్వాత వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఒక్క సారిగా విరుచుకుపడ్డారు. దీంతో పరిస్థితి మరింత తవ్రంగా మారింది. చంద్రబాబు పర్యటన విషయంలో, భద్రత విషయంలో పోలీసుల తీరు వివాదాస్పదమవుతోంది. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న నేతకు ఇవ్వాల్సినంత ప్రోటోకాల్ ఇవ్వడంలేదని దాడులు చేయడానికి వచ్చే వారిని ఉద్దేశపూర్వకంగా కాన్వాయ్ దగ్గరకు వెళ్లేందుకు సహకరిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నాయి. చంద్రబాబు చూట్టూ ఎన్ఎస్‌జీ కమెండోలు రక్షణగా ఉన్నా రాళ్లు వచ్చి పడటం భద్రతా వైఫల్యానికి పరాకాష్టగా నిలిచిందని చెబుతున్నారు.

**పుంగనూరులో విధ్వంసంపై సజ్జల సీరియస్** అంగళ్లు, పుంగనూరులలో శుక్రవారం జరిగిన చంద్రబాబు రోడ్ షో ఉద్రిక్తతలకు దారితీయడంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన దాడులు, విధ్వంసంపై వైసీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. చంద్రబాబు రెచ్చగొట్టే ధోరణితో ఉన్నాడన్నారు. చంద్రబాబు పిచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారని, నేడు జరిగిన విధ్వంసం వెనుక ఉన్నది టీడీపీ నేతలేనని ఆరోపించారు. మొన్న పులివెందులలో ఇదే ధోరణితో చంద్రబాబు ఉన్నాడని, ఈరోజు సైతం వాళ్లపై వాళ్లే దాడి చేసుకుని వైసీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. టీడీపి వాహనంలో తుపాకీ ఎలా దొరికింది, ఏం చేద్దామని తుపాకీ తీసుకొచ్చారని ప్రశ్నించారు. టీడీపీ ఎంత రెచ్చగొట్టినా తాము సంయమనం పాటించామని, అంగళ్లు ఘటనలో యాక్షన్, రియాక్షన్ రెండూ నాయకత్వంలోనే జరిగాయని వ్యాఖ్యానించారు. ఇలాంటి వైఖరి మంచిది కాదు అని, పోలీస్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు.

**పుంగనూరులో ప్రీప్లాన్డ్ దాడులు.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న ఎస్పీ** పుంగనూరులో జరిగిన రాళ్ల దాడుల ఘటనల్లో ఇరవై మంది పోలీసులు గాయపడ్డారని చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో డీఎస్పీ కూడా గాయపడ్డారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రెచ్చగొట్టడం వల్లే దాడులు జరిగాయని ప్రాథమికంగా నిర్ధారించామని ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం అన్నమయ్య జిల్లాలో ములకలచెరువు గ్రామంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన చంద్రబాబునాయుడు తంబళ్లపల్లె ఎమ్మెల్యేను రావణ అని సంబోధించారని తెలిపారు. దీంతో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు నిరసన తెలిపేందుకు నిర్ణయించుకున్నారన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా.. అంగళ్లు గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు రోడ్‌ను బ్లాక్ చేశారని తెలిపారు. నిరసన వ్యక్తం చేయడానికే ఇలా వైసీపీ కార్యకర్తలు రోడ్డును బ్లాక్ చేశారన్నారు. ఇలా చేసినందుకు టీడీపీ కార్యకర్తలు వైసీపీ కార్యకర్తలపై రాళ్ల దాడులు ప్రారంభించారని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనలో అటు వైసీపీ, ఇటు టీడీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయన్నారు. ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారని.. తెలిపారు. అంగళ్లు గ్రామానికి చంద్రబాబు వచ్చిన తర్వాత కార్యకర్తలను మరింతగా రెచ్చగొట్టారని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తామని ఎస్పీ రిషాంత్ రెడ్డి తెలిపారు.

# పవన్ నోట ముందస్తు ఎన్నికల మాట

సీఎం జగన్ పాలన ఎలా ఉందంటే.. రాజకీయం అంటే భయపెట్టడం, బెదిరించడం అనేలా ఉందన్నారు. రాజకీయం అంటే బాధ్యత, జవాబుదారీతనం ఉండాలని పవన్ అభిప్రాయపడ్డారు. జగన్ అనే అరాచకశక్తిపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని జనసేన శ్రేణులకు ఈ సందర్భంగా పవన్ పిలుపునిచ్చారు.న్యాయమార్గంలో ఎవరూ ఉండకూడదు, ఒకవేళ న్యాయంగా డబ్బు సంపాదించినా జనాలు మాట్లాడకూడదు, కామ్ గా కూర్చోవాలి అనే తీరుగా సీఎం జగన్ పాలన ఉందని విమర్శించారు. గతంలో రాజకీయాలపై ఏదో మూల ప్రజల్లో భయం ఉన్నా, ఇప్పుడు వైసీపీ దాన్ని పరిపూర్ణం చేసిందంటూ సెటైర్లు వేశారు. తనకు అపారమైన జనాధరణ ఉందని, తెలంగాణలోనూ పార్టీ నడుపుతున్నాం కానీ అక్కడ ఇబ్బంది కలగలేదన్నారు. కానీ ఏపీలోనే జనసేనను ఎదుర్కొనేందుకు, ఇబ్బందులు పెట్టేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తుందో అర్థం కావడం లేదన్నారు. త్యాగం, బాధ్యత, విలువలు, జవాబుదారీతనం ఉన్నవారి వెంట ప్రజలు నడుస్తారని పవన్ చెప్పారు. నా చుట్టూ తిరిగితే నాయకులు కాలేరు. ఏరోజూ కూడా సీట్ల కోసం ఎవ్వరి నుంచి ఒక్క రూపాయి కూడా డబ్బులు తీసుకోలేదని జనసేనాని స్పష్టం చేశారు. ఒకవేశ సీటు కోసం ఎవరికైనా డబ్బులు ఇచ్చారంటే ఇది మీ తప్పిదమే అని పార్టీ శ్రేణులను హెచ్చరించారు. ఇటీవల ఒకరు తన మనిషి అని చెప్పి, పవన్ తో ఫోటో తీయిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశారు. ఆ వ్యక్తి ఎవరో కూడా తనకు తెలియదన్నారు. ఇలాంటివి ప్రోత్సహించకూడదని, వీటిని మొగ్గ దశలోనే తుంచివేయడం మంచిదన్నారు.

# ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా పనిచేయలేను

రోహిత్ డియో, ఇతర న్యాయవాదులు, కేసు విచారణకు హాజరైన నిందితులు, పోలీసులు, ఇతర సిబ్బంది అందరూ ఉన్నారు. ఆ సమయంలో కొన్ని కేసులను జస్టిస్ రోహిత్ డియో విచారణ జరిపారు. ఉన్నట్టుండి ఒక్కసారి తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆత్మగౌరవం విషయంలో రాజీపడి తాను ఆ పదవిలో ఉండదలచు కోలేదని జస్టిస్ రోహిత్ డియో చెప్పినట్లు మరో లాయర్ బయటికి వచ్చిన తర్వాత చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులో ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. తాను ఎన్నోసార్లు వారిపై ఆగ్రహం, కోపం వ్యక్తం చేశానని అన్నారు. అవన్నీ ఆయా కేసు విచారణలో భాగంగానే జరిగిందని వారిని బాధపెట్టాలని తాను అలా చేయలేదని వారికి వివరించారు. వారు జీవితంలో, వృత్తిలో మరింత మెరుగుపడాలని.. మరిన్ని విషయాలు తెలుసుకునేందుకే అలా అన్నట్లు వెల్లడించారు.కోర్టులో ఉన్న వారందరూ తన కుటుంబ సభ్యుల్లాంటివారని అన్నారు. తాను రాజీనామా చేశానన్న విషయం చెబుతున్నందుకు తనను క్షమించాలని కోరారు. తాను తన జడ్జి పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. ఆత్మగౌరవాన్ని చంపుకుని ఆ పదవిలో పనిచేయలేనని మిగిలిన వారంతా కష్టపడి పనిచేయాలని జస్టిస్ రోహిత్ డియో చెప్పినట్లు న్యాయవాది తెలిపారు. అయితే ఈ ఘటన తర్వాత బయటికి వచ్చిన జస్టిస్ రోహిత్ డియో మీడియాతో మాట్లాడారు. వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేశానని అయితే అవేంటో మాత్రం ఆయన చెప్పడానికి నిరాకరించారు. పలు కీలక కేసు విచారణలో జస్టిస్ రోహిత్ డియో పాత్ర ఉంది. నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో అరెస్టైన ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సాయిబాబాను గతేడాది జస్టిస్ రోహిత్ డియో నిర్దోషిగా ప్రకటించారు. ప్రొఫెసర్ సాయిబాబాకు విధించిన జీవిత ఖైదును కొట్టేస్తూ జస్టిస్ రోహిత్ డియో ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తర్వాత ఈ తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించింది. దీంతోపాటు నాగ్‌పూర్ - ముంబయి సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీన చేసిన తీర్మానంపై నకూడా గత వారం జస్టిస్ రోహిత్ డియో స్టే విధించారు. 2016 వరకు మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌గా పనిచేసిన జస్టిస్ రోహిత్ డియో 2017లో బాంబే హైకోర్టు జడ్జిగా నియామకం అయ్యారు. 2025 డిసెంబరుతో జస్టిస్ రోహిత్ డియో పదవీకాలం ముగియనుండగా రెండేళ్ల ముందుగానే జస్టిస్ రోహిత్ డియో తన పదవికి రాజీనామా చేశారు.

## బందిపోట్ల రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా ఆ దమ్ముందా?

అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల గడువు పొడిగించాలని, కేసీఆర్ రెండు దఫాల మేనిఫెస్టోపై, ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మీ డబుల్ టర్మ్ కి ఇదే ఆఖరి సెషన్ అన్నారు.కేసీఆర్ దొర నిజంగా తెలంగాణ ప్రజల మేలుకోరే వారే అయితే మీ పాలన మీద మీకు నమ్మకమే ఉంటే, ఈ ఆఖరి సెషన్‌లో అయినా మేనిఫెస్టో మీద ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నియంతలా పాలించడం, దోచుకోవడం తప్ప మీకేం చేతనైందని ధ్వజమెత్తారు. ముమ్మాటికీ మీది బందిపోట్ల రాష్ట్ర సమితి, తాలిబన్ల రాష్ట్ర సమితి అని విమర్శించారు. ఎన్నికల సమయంలో బయటకు రావడం కాదని, తొమ్మిదేళ్లలో ఇచ్చిన హామీలపై కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదో చెప్పాలన్నారు. ఉచిత ఎరువులు, కేజీ టు పీజీ ఉచిత విద్య, నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమిపై సమాధానం చెప్పాలన్నారు. ఎస్సీలకు కేటాయిస్తామన్న రూ.50వేల కోట్ల నిధులపై చర్చించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఎస్సీ వర్గీకరణపై కేసీఆర్ నోరు విప్పాలన్నారు. అమరుల కుటుంబాలకు ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. వీటన్నింటికి బందిపోట్ల రాష్ట్ర సమితి అధ్యక్షుడు, ఎన్నికల కుంభకర్ణుడు చంద్రశేఖరుడికి సమాధానం చెప్పే దమ్ముందా? అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# లోకేష్ ఆరోపణలు అసత్యం

**పల్నాడు** ప్రభుత్వ భూములు ఆక్రమించిన భూ కబ్జా రాయుడు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం సభలో చేసిన ఆరోపణలపై వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు స్పందించా రు.పల్నాడు జిల్లా వైసిపి కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతున్నావ్ సెంటు ప్రభుత్వ భూమిని తాను ఆక్ర మించిన ట్లు నిరూపిస్తే కనుక తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.కావాలనే ఆరోపణలు చేస్తు న్నారని ద్వజమెత్తారు.

## అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు
# ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖుతుబొద్దిన్ పాషా**

**మెట్ పల్లి** అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం టిపిసిసి డెలికేట్ సుజిత్ రావు నివాసంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అర్హులైన సుమారు 180 మందికి ఇళ్ల స్థలాలను ఇప్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో 180 మంది విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇప్పించడం గొప్ప విషయమన్నారు. అయితే ఇదే తరహాలో కోరుట్ల నియోజకవర్గంలో సైతం అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు పత్రికా రంగంలో ఎనలేని సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఎంతోమంది జర్నలిస్టులకు సైతం సొంత ఇల్లు లేవని, వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టును గుర్తించి ఇళ్ల స్థలాలను మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వమే వారికి ఇంటి నిర్మాణాలను ఉచితంగా చేపట్టి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరే రాజకుమార్,ఘని సింగ్,ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# వరకట్న వేధింపులకు మహిళ ఆత్మహత్య

**హైదరాబాద్** ఉప్పల్‌లో దారుణం చోటు చేసుకుంది. వరకట్న వేధింపులు భరించలేక ఓ మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన దంపతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్‌తో సంధ్యారాణికి సంవత్సరం క్రితం వివాహం జరిగింది. పెద్దల సమక్షంలో పెళ్లి కోసమని, వరకట్నం కింద మూడు లక్షల పదివేలు క్యాష్ , పది తులాల బంగారం, ఫర్నిచర్ ఇచ్చారు.

అయితే పెళ్ళికొడుకు ప్రవీణ్ కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడంతో పెళ్లయిన రెండు నెలలకే హైదరాబాద్ వచ్చి కాపురం పెట్టారు. కొద్దిరోజులు బాగానే ఉన్నారు.అంతలోనే అదనంగా వరకట్నం కావాలని సంధ్య రాణిని వేధించడం మొదలు పెట్టాడు. ఈ విషయం అమ్మాయి తల్లికి చెప్పగా అదనంగా వరకట్నం ఇవ్వలేనని అల్లుడితో చెప్పింది. దీంతో ప్రవీణ్ తన భార్య పట్ల క్రూరంగా వ్యవహరించాడు.

అతని వేధింపులు భరించలేక గురువారం అర్ధరాత్రి సంధ్యారాణి ఆత్మహత్య చేసుకుంది.విషయం తెలుసుకున్న సంధ్యారాణి తల్లి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ నిర్వహిస్తున్నారు...

# రోడ్డు ప్రమాదంలో భార్య,భర్తలు మృతి....
## మరో ఇద్దరి పరిస్థితి విషమం

**శ్రీ సత్యసాయి** అగళి మండలం పి.బ్యాడిగేర గ్రామ సమీపంలో టాటా ఏసీ, కారు ఢీ కొన్నాయి. దాంతో కారులో ఉన్న రాధమ్మ (38) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త హనుమంతరాయప్ప (45) పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం శిరకు తరలించారు.

వివరాల్లోకి వెళితే శిరా వైపు నుంచి కూరగాయలు వేసుకుని హిందూపురం వైపు వెళుతున్న టాటా ఏసీ లగేజీ వాహనం. అగళి వైపు నుంచి శిర వెళుతున్న కారు పి.బ్యాడిగేర వద్ద ఢీ కొన్నాయి. ఈ ఘటనలో రాధమ్మ (38) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త హనుమంతరాయప్ప(45) ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.

మృతురాలి తమ్ముడు మంజునాథ్,టాటా ఏసీ డ్రైవర్ ఖలీమ్ లకు తీవ్రంగా గాయ పడ్డారు.రోళ్ళ మండలం రత్నగిరిలో పుట్టినిల్లుకు వెళ్లి తిరిగి శిరకు వెళుతున్నపుడు ప్రమాదం జరిగింది. భార్య భర్తలు ఇద్దరిది కర్ణాటక పావగడ పట్టణం. ఈ ఘటన తెలుసుకున్న అగళి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## కోరుట్ల తాహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఇట్యాల కిషన్



**కోరుట్ల** కోరుట్ల తాహసిల్దార్ గా ఇట్యాల కిషన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.. ఇక్కడ తాహసిల్దార్ గా పనిచేసిన ఎన్. రాజేష్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో జన్నారంలో విధులు నిర్వహిస్తున్న ఇట్యాల కిషన్ కోరుట్ల తహసిల్దార్ గా వచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడిన అందులో అక్రమ నిర్మాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .మండల, రెవెన్యూ అధికారులు,ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. బాధ్యతలు చేపట్టిన ఆనంతరం తాహసిల్దార్ ఇట్యాల కిషన్ ఆర్డీవో రాజేశ్వర్,జిల్లా కలెక్టర్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు..

## శ్రీశైలం డ్యాం కు పెరుగుతున్న నీరు



**శ్రీశైలం** కృష్ణా నది పరివాక ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి వరద నీరు కొనసాగుతుంది. శుక్రవారం వారం మధ్యాహ్నం 12 గంటలకు సమయానికి జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 12.201 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 36.339 క్యూసెక్కులు, మొత్తంగా 48.540 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైల డ్యాంకు చేరింది.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 858.40 అడుగులునీటి నిల్వ 215టీఎంసీలుగా సామర్థ్యంఉండగా ప్రస్తుత నీటినిల్వ 101.1935టీఎంసీలుగా ఉంది.

## సంకటహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

**– అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**

సంకటహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు ఈరోజు సంకల్పం చేసుకుంటారు. సంకటహర చతుర్థి పర్వదినం రోజున శ్రీ విఘ్నేశ్వర స్వామి కి 121 మోదకుడు సమర్పించడం అలాగే దూర్వాలు సమర్పించడం ఎంతో శ్రేయస్కరం అని భక్తులు విశ్వసిస్తుంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను ముగించి భోజనాలు చేస్తారు . ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయంలోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**కమాన్ పూర్** పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పాలకుర్తి మండలం సర్పంచ్ సూర సమ్మయ్య కోరారుపాలకుర్తి మండలం గ్రామ పంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె కు సంఘీభావం తోపాటు భోజన సదుపాయం కెశోరం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు సుర సమ్మయ్య ఏర్పాటు చేశారు.గ్రామాల అభివృద్ధిలో మరియు గ్రామాల పరిశుభ్రత లో ప్రముఖ పాత్ర వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది గత జూలై ఆరవ తేదీ నుండి నిర్వధిక సమ్మె చేస్తున్నారు వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారిని పేర్మినెంట్ చేయాలని మరియు ఇతర డిమాండ్స్ కూడా చేస్తున్నారు ఇట్టి డిమాండ్స్ అన్ని కూడా న్యాయ సమ్మతమైనవి. గ్రామాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తూ వారి కుటుంబాలను మాత్రం నిత్యం కష్టాలతో చాలీచాలని జీతాలతో ఎన్నో ఒడిదురుకులతో దుర్భర జీవితాలను కడుపుతున్న కార్మికుల గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే తీర్చాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కెశోరం సిమెంట్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కార్మికులకు వంట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .మరియు వారి డిమాండ్స్ అన్ని కూడా తక్షణమే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్నూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట ప్రశాంత్ , పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు అశోక్, ఆర్కాల సతీష్ సీనియర్ నాయకుడు, పాలకుర్తి రైతు సంఘం అధ్యక్షులు నారా సత్తయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు తలారి శంకర్ వేల్పుల రాజకుమార్ వైద్య నరేష్ సామంతుల అజయ్ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ఉపాధ్యక్షులు నూకల గట్టయ్య సీనియర్ నాయకులు సంతపురి కనుకయ్య, సాతిని సంజీవ్ పుల్లసత గౌడ్ మాదాసు రమేష్ రాజకుమార్ ఇతరులు పాల్గొన్నారు.

## రాహుల్ పోటీకి లైన్ క్లియర్ అయినట్టేనా

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పరువు నష్టం దావా కేసులో రాహుల్ గాంధీ న్యాయ పోరాటం మొత్తానికి ఫలించింది. సుప్రీంకోర్టు స్టే కారణంగా గతంలో ఆయనను దోషిగా తేల్చిన తీర్పు చెల్లకుండా పోయింది. ఇప్పుడిప్పుడే కాస్త జనాల్లో తరచూ తిరుగుతూ పార్టీ క్యాడర్‌ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రాహుల్ గాంధీకి ఈ తీర్పు మరింత జోష్ ఇచ్చిందనే చెప్పాలి. పైగా ఈ మధ్యే కర్ణాటకలో బీజేపీపై గెలిచిన ఉత్సాహంతో ఉంది కాంగ్రెస్. కాస్త దృష్టి పెడితో లోక్‌సభ ఎన్నికల్లోనూ గట్టిగానే సీట్లు సంపాదించుకోవచ్చు అన్న ధీమాతో ఉంది. కాకపోతే...రాహుల్ గాంధీ గ్రౌండ్ లెవెల్‌లో ఎంత యాక్టివ్‌గా ఉన్నప్పటికీ ఆయనపై అనర్హతా వేటు పడడం కాంగ్రెస్‌కి సవాలుగా మారింది. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో ఈ లైన్ కూడా క్లియర్ అయినట్టే. సరిగ్గా ఎన్నికల ముందు ఆయనపై ఇలా అనర్హత వేటు పడడం, న్యాయ పోరాటంలో గెలవడం లాంటి పరిణామాలతో ఎంతో కొంత కాంగ్రెస్‌కి కలిసొచ్చే అవకాశాలున్నాయి. అందులోనూ రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా దారి దొరికింది. అందుకే...రాహుల్ ఎంపీ సభ్యత్వం ఎప్పుడు పునరుద్ధరిస్తారన్న ఆసక్తికర చర్చ మొదలైంది ఇండియా కూటమిలో.ప్రస్తుతం సుప్రీంకోర్టు తీర్పు కాపీని లోక్‌సభ సెక్రటేరియట్‌కి పంపుతారు. ఆ తరవాత స్పీకర్ దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటారు. ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయడానికి ఆస్కారం ఉండదు. సుప్రీంకోర్టే స్వయంగా కాపీలు పంపింది కాబట్టి వెంటనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్పీకర్ ఆ కాపీని ఎన్నికల సంఘానికి పంపుతారు. ఇదంతా జరగడానికి కనీసం రెండు మూడు రోజుల సమయం పడుతుంది. అంటే అంతా సవ్యంగా జరిగితే వచ్చే వారం రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రీస్టోర్ చేసే అవకాశాలున్నాయి.

## కోట్లనర్సింహుల పల్లిలో బయట పడ్డ పురాతన విగ్రహాలకు భద్రత కల్పించాలి

**– బీజేపి ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ గౌడ్**

**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కోట్ల నర్సింహులపల్లి గ్రామంలో బయట పడ్డ పురాతనమైన విగ్రహాలకు భద్రత కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంగాధర లయన్స్ క్లబ్ అధ్యక్షులు దూలం కళ్యాణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ గౌడ్ మాట్లాడుతూ కోట్ల నర్సింహుల పల్లి గ్రామాన్ని కొంత మంది యువకులు నాయకులు గ్రామస్థులతో కలిసి సందర్శించినట్లు తెలిపారు. 2018 మరియు 2020 సంవత్సరంలో జైనుల కాలం నాటి పార్శ్వనాథుడు, వృషబనాథుడు విగ్రహాలు బయటపడ్డయని అప్పటి ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ మరియు ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ వారు వచ్చి వాటిని ఇక్కడి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ పంచాయితీ ఆదినంలో భద్రపరచవల్సిందిగా చెప్పారని తెలిపారు. కానీ ఇప్పుడు దానికి సెక్యూరిటీ లేదని ఈ మధ్య కాలంలో కొంతమంది వ్యక్తులు ప్రయివేట్ వారికి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని దానికి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి గ్రామ ఆదినంలో ప్రభుత్వ భూమిలో ఆలయం నిర్మించి భద్రత పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్, ఒగ్గు శ్రీనివాస్ ,తోట వెంకటేష్, సుంకరి వెంకటేష్, దోమకొండ మల్లేష్, రాగం మహేష్, పురుమల్ల కరుణాకర్, కంది అరవింద్, కొత్త అంజి, గుంట అనిల్, శివరాత్రి చంద్,గుంట మల్లేష్, పురుమల్ల రవి, ఇరుగురాళ్ల మహేష్, బైరి శేఖర్, మంద గణేష్ ,తడగొండ విజయ్, దూలం అనిల్ పాల్గొన్నారు.

## అనన్య నాగళ్ల కీలక పాత్రలో 'తంత్ర'

'మల్లేశం', 'వకీల్‌సాబ్' చిత్రాల ఫేం అనన్య నాగళ్ల ప్రధాన పాత్ర పోషిస్తున్న చిత్రం 'తంత్ర'. హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం పోస్టర్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేసింది. భయంకరమైన క్షుద్రశక్తులు అనన్యని పీడిస్తున్నట్టుగా కనపడుతున్న పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. 'మగధీర'లో షేర్‌ఖాన్ లాంటి ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన దివంగత నటుడు శ్రీహరి తమ్ముడి కొడుకు ధనుష్ ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు. మరో కీలక పాత్రలో 'మర్యాదరామన్న' ఫేం సలోని ఈ సినిమా ద్వారా రీఎంట్రీ ఇస్తోంది.మన తంత్ర శాస్త్రానికి చెందిన విస్తు గొలిపే రహస్యాలు ఈ మూవీ ద్వారా చెప్పబోతున్నట్లు చిత్ర బృందం పేర్కొంది. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్, వి ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో శ్రీనివాస్ గోపిశెట్టి అనే కొత్త దర్శకుడు పరిచయం అవుతున్నాడు. "ఫిమేల్ ఓరియెంటెడ్ లైన్‌తో రూపొందుతున్న హారర్ ఎంటర్‌టైనర్ ఇది. భారతీయ తాంత్రిక శాస్త్రం, పురాణగాథల నేపథ్యంలో ఆద్యంతం ఉత్కంఠగా సాగుతుంది" అని దర్శకనిర్మాతలు తెలిపారు. నటీనటులు అనన్య నాగళ్ల. ధనుష్, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ తదితరులు

## కండ్ల కలక సమస్యపై అవగాహన కార్యక్రమం

**మద్దికేర** మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఆదేశానుసారం హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా స్థానిక మోడల్ గర్ల్స్ హాస్టల్ నందు విద్యార్థులకు వాతావరణ మార్పుల వల్ల సంభవించే కండ్ల కలక ఆరోగ్య సమస్య పై శుక్రవారం రోజున అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా మాట్లాడుతూ కండ్ల కలక బ్యాక్టీరియా, వైరస్,కెమికల్స్ వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని,కండ్ల కలక వారం పది రోజుల్లో తగ్గిపోతుందని,పిల్లలకు ప్రమాదకరమని,అశ్రద్ధ చేస్తే చూపు మందగించడం,చూపు పోయే అవకాశం ఉందని సూచించారు.కన్నులు ఎర్రగా మారడం, కంటి నుండి నీరుకారడం, కంటి రెప్పల వాపు, కళ్ళు రెప్పలు అంటుకొని పోవడం ,కండ్ల నుంచి పుసి రావడం, కళ్ళ నొప్పి,దురద, మంట కండ్ల కలక లక్షణాలని,ఈ లక్షణాలున్నచో కంటి వైద్యులను సంప్రదించాలని,కండ్లకలక పై అవగాహన పెంచుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చని తెలిపారు.సామాజిక దూరం పాటించడం, కండ్ల కలక వచ్చినవారు వాడిన వస్తువులను తాకడం మరియు వారి వస్తువులను వాడటం చేరాదని, తరచూ చేతులు శుభ్రంగా కడుకోవాలని, కండ్ల కలక వచ్చినవారు కళ్లద్దాలు వాడటం అవసరమని సూచించారు. కండ్ల కలక అనేది చాలా సాధారణ కంటి జబ్బు అయినా మొదట్లోనే దానిని నివారించుకోవాలని, పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేకున్నా తగు జాగ్రత్తలు పాటిస్తు,కళ్ళు మంచినీటితో శుభ్రపరుస్తూ,తీవ్రతను బట్టి మీ దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేక కంటి వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు.ఈ అవగాహన సదస్సులో హాస్టల్ వార్డెన్ ఉషారాణి, సచివాలయం హెల్త్ సెక్రటరీ అంజలి,ఆశా కార్యకర్త ఫాతిమా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డిఎస్పీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీ లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా బదిలీ పై వెళుతున్నడీఎస్పీ శ్రీనివాస్, జిల్లా నుండి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన రిజర్వు ఇన్స్పెక్టర్ నవీన్ లను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ శాలువా తో సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆనంతరం బదిలీ పై వెళ్తున్న డిఎస్పి శ్రీనివాస్, ఆర్.ఐ నవీన్ లు మాట్లాడుతూ జిల్లా లో నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు.

## అంబరిషోపాఖ్యానం వింటే ఏకాదశవ్రత ఫలితం

**– బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి**



**జగిత్యాల** భాగవత సప్తాహంలోని అంబరిషోపాఖ్యానం ఎవరైతే వింటారో వారికి ఏకాదశవ్రత ఫలితం లభిస్తుందని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పౌరాణికులు, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో నడుస్తున్న భాగవత సప్తాహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వూటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భాగవత సప్తాహం శుక్రవారం ఐదవ రోజుకు చేరుకోగా గజేంద్రమోక్షం, వామన చరిత్ర, మత్స్య అవతారం, మత్స్య పురాణం, అంబరీష మహర్షి చరిత్ర ఘట్టాలను సంతోష్ కుమార్ శాస్త్రి భక్తుల కళ్ళకు కట్టినట్టు వివరించారు.సాయంత్రం వేళలో హనుమాన్ చాలీషా పారాయణం చేసి శ్రీకృష్ణ జననం సందర్భంగా మహిళలు కోలాటాలు ఆడారు. జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ కార్యక్రమంలో పాల్గొనగా బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఆశీర్వాదం చేశారు. అలాగే జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు లను సంతోష్ కుమార్ శాస్త్రి సన్మానించి భాగవత గ్రంథాలను అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ శాస్త్రి అభిబాషణ చేస్తూ సూర్యవంశంలో ఉద్భవించినవాడే అంభరీషుడని, అంబరిశుని గూర్చి తెలుసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందన్నారు. ఆదిత్యహృదయ స్తోత్రాన్ని ప్రతి ఒక్కరు పఠించాలని సూచించారు.సూర్యుడు ఆత్మకారకుడని, చంద్రుడు మనోకారకుడని చెబుతూ సూర్య, చంద్రులను పూజిస్తే భవిష్యత్తులో ఇబ్బందులుండవని సూర్యాష్టకంలో చెప్పారని, శాస్త్రంలో చెప్పిందే మేము చెబుతున్నామని వివరించారు.ఆదివారం స్త్రీ, మధు, మాంసాధులను ముట్టకూడదని, క్షవరం చేయించుకోరాధని, ఆదివారం అందరూ పవిత్రంగా ఉండి దైవరాధాన చేయాలని బ్రహ్మశ్రీ సూచించారు. వ్యాస, గురుపౌర్ణమికి సాయిబాబాకు ఏలాంటి సంబంధంలేదని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో చెట్ల చంద్రశేఖర్,కొత్త మోహన్, పల్లెర్ల కిషన్, సత్యనారాయణ,మధుశర్మ, కోటగిరి రమేష్, సామాజిక కార్యకర్తవుటు రామచంద్రం,బొల్లం చంద్రప్రకాష్ ,రేవతి, వంశీకృష్ణ, స్పందన, రేణిగుంట ఉమాశంకర్, సృజన, రాచకొండ సుధాకర్, సత్యవతి, ఆమెటి భూమయ్య ,గౌరీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 50 స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడీ




**సికింద్రాబాద్** ప్రధాని నరేంద్ర మోదీ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 50 స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో తెలంగాణలో 21 స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్లో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13 స్టేషన్లు, కర్ణాటకలో 1 స్టేషన్ ఉన్నాయి. మొత్తం 50 స్టేషన్లకు కలిపి దాదాపు రూ. 2,079.29 కోట్ల ఖర్చుతో ఈ పనులు చేపట్టనున్నారు అమృత్ భారత్ స్టేషన్ పథకం ( ఎబి ఎస్ ఎస్ ) మొదటి దశలో, తెలంగాణలో 21 స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్లో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13 స్టేషన్లు మరియు కర్ణాటకలో 1 స్టేషన్కు కలిపి దాదాపు రూ. 2.079.29 కోట్లు రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన ఎబి ఎస్ ఎస్ విధానంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుంది.

## సీమకు జగన్ చేసిందేమీ లేదు

**మదనపల్లె** వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరిగేషన్ ప్రాజెక్టుల పై జిమ్మిన విషాన్ని ప్రత్యక్షంగా ప్రజలకు చూపించి, వివరించడానికి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు రాష్ట్రంలో పర్యటిస్తున్నారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచినబాబు పేర్కొన్నారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, మోడెంసిద్ధప్ప, దొరస్వామినాయుడు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల అధికారంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 102 ప్రాజెక్టులను సైతం ఒక్క జీవోతో రద్దు చేశారని ఆరోపించారు. తెలుగు గంగ ప్రాజెక్టు 2020 నాటికి పూర్తి చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికి నేటికీ పూర్తి చేయలేని అసమర్థులని ఎద్దేవా చేశారు. అలాగే హంద్రీనీవా, గాలేరు–నగిరి పూర్తి చేయకుండా ఇరిగేషన్ పరంగా రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. కేవలం రాయలసీమ ప్రాంతంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని విమర్శించారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయాలనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మదనపల్లెకు రానున్నారని, కావున ప్రజలు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పాలకొల్లులో శాంతి ర్యాలీ

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లాపాలకొల్లులో మణిపూర్ మారణకాండను నిరసిస్తూ క్రైస్తవ, ముస్లిం సంఘాల నేతృత్వంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పూలపల్లిలోని అంబేద్కర్ భవనం నుంచి లాకులు సెంటర్, గాంధీ బొమ్మల సెంటర్, బస్టాండ్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సకల జాతుల సమ్మేళనం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. మణిపూర్ మారణకాండ కేసును సీబీఐకు అప్పగించాలని నినాదాలు చేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట మణిపూర్ సంఘటనలు బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## వృద్ధురాలికి ఇల్లు కట్టిచ్చిన కొవ్వలి ఫౌండేషన్

**నరసాపురం** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎండ వానలకు గూడులేని ఓ వృద్ధురాలు పడుతున్న బాధలకు కొవ్వలి ఫౌండేషన్ చలించి సొంత ఇల్లును నిర్మించి ఇచ్చింది. మండలంలోని వేములదీవి పంచాయతీ పరిధిలోని కాపులు గడప గ్రామానికి చెందిన ఉంగరాల సూర్యకాంతం పూరి గుడిసెలో ఉంటున్న విషయం తెలుసుకొని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి నాయుడు ఆమెకు ఎవరూ లేనరి తెలుసుకుని వెంటనే సొంత నిధు లతో ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఒక గది, బాత్రూమ్తో ,రేకుల షెడ్ నిర్మించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్, నీలిమ, నంద్యాల హనుమంతు, విశ్వేశ్వరావు, ఆకాష్, శివ, నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17 నుంచి సిపిఐ బస్సు యాత్ర

**కాకినాడ** దేశంలో ప్రజాస్వామ్యం మాయమైందని మానవ హక్కులు హరించబడ్డాయని దళితులు, ఆదివాసీలు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని ఈ రెండు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 27 వరకు బస్సు యాత్ర జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగా ప్రభాకర్ తెలియజేశారు.కాకినాడ గాంధీభవన్లో సిపిఐ రెండు రోజుల శాఖ కార్యదర్శుల వర్క్ షాప్ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు పార్టీ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆవిష్కరించారు.ఈ ప్రారంభ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ అధ్యక్షత వహించారు. ముందుగా దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణమైన మణిపూర్లో అల్లర్లకు, అత్యాచారాలకు, మారణ కాండకు బిజెపి విధానాలే కారణమని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు స్పందించిన తర్వాత నరేంద్ర మోడీ స్పందించారని అదేవిధంగా పార్లమెంట్లో ప్రతిపక్షాలు ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నా ఇప్పటివరకు మోడీ మాట్లాడలేదన్నారు.ఈనెల 17న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నుండి సిపిఐ బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని దీన్ని అన్ని వర్గాల వారు జయప్రదం చేయాలని దేగ పిలుపునిచ్చారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలు చెంపపెట్టు లాంటివి

**– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. ఖుతుబొద్దిన్ పాషా**

**కోరుట్ల** గుజరాత్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగి రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షపై 'స్టే' విధిస్తూ ఆదేశాలు జారీ చేయడం బీజేపీకి చెంపపెట్టు లాంటిదని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల జైలు శిక్షపై స్టేను విధిస్తూ ఆదేశాలు ఇచ్చిందని, ఈ సందర్భంగా విద్వేషంపై ప్రేమ విజయం సాధించినట్లు అని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు ఆది నుంచి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే బీజేపీకి సరైన గుణపాఠం చెబుతామన్నారు. కాగా సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.

న్యాయం గెలిచిందని, బీజేపీ ప్రభుత్వ కుట్రలు చిత్తు అయ్యాయని అన్నారు. రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వంపై కుట్రపూరితంగా అనర్హత వేటు వేయించారని మండిపడ్డారు. అధికారిక నివాసాన్ని కూడా ఖాళీ చేయించారని, ఇవి దుర్మార్గపు చర్యలని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై దేశంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ నిర్ణయంతో చట్టం, న్యాయంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. రాహుల్ గాంధీకి అండగా నిలిచారని అన్నారు. రానున్నా ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యూత్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరే రాజకుమార్,ఘని సింగ్,ఎండి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు

## వైద్యారోగ్యరంగంపై ఓవైసీ ప్రశంసలు

**హైదరాబాద్** తెలంగాణ వైద్యారోగ్య రంగం అభివృద్ధి పై అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసి ప్రశంసల జల్లులు కురిపించారు. సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి హరీశ్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ కాలేజీల ఏర్పాటులో, ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వానిది గొప్ప కృషి, సరికొత్త రికార్డ్ అంటూ ప్రశంసలు ఇచ్చారు.

# లంచం ఇచ్చుకో ప్రభుత్వ స్థలంలో కట్టుకో



## మేడిపల్లి రెవిన్యూలో కొత్త దందా

- ప్రభుత్వ స్థలాలను పరోక్షంగా అమ్ముకుంటున్న రెవిన్యూ అధికారులు, కార్పొరేటర్లు
- అవినీతే లక్ష్యంగా కార్పొరేటర్ల అధికారుల తీరు
- ప్రభుత్వ భూమి స్వాహా పై చోద్యం చూస్తున్న కలెక్టర్






**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** మేడిపల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 63/1 రాజీవ్ నగర్ కాలనీలో ఎల్లమ్మ గుట్ట మాయమవుతుంది. రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి ప్రభుత్వ స్థలాలను అమ్ముకుంటున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ శాఖ అధికారులు కరెంటు మీటర్లు ఇచ్చి కబ్జా స్థలాలను లీగల్ చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. 13వ వార్డు కార్పొరేటర్ కను సైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులకు ముందుగానే కావలసిన వాటా ఇచ్చి ఈ అక్రమ నిర్మాణాలు చేపిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం నీతి నిజాయితీకి మారుపేరుగా వ్యవహరిస్తారు తప్ప ఇక్కడ పూర్తి అవినీతి అక్రమాలే దర్శనమిస్తున్నాయన్నారు. గతంలో కూడా కొంతమంది రాజకీయ నాయకులు సర్వేనెంబర్ 63/1 కబ్జా చేసి ప్లాట్లుగా అమ్ముకొని కోట్లు గడించి రాజకీయ నాయకులుగా వ్యవహరిస్తున్నారని చిల్లి గవ్వ లేని వారు కూడా ప్రభుత్వ స్థలాలలో ఈ కబ్జాల పర్వం ప్రారంభించి కోట్లు గడిచారని స్థానికులు పేర్కొన్నారు. రాజీవ్ నగర్ ఎల్లమ్మ గుట్టపై ఎవరికి వాళ్లే ప్లాట్లు చేసుకుని స్థానిక కార్పొరేటర్ ను సంప్రదించడంతో ప్లాటుకు ఒక రేటు కట్టి పాత పట్టాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఇది అంత మేయర్ కు తెలిసే జరుగుతుందని ఇందులో మేయర్ హస్తం కూడా ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా రాజకీయ నాయకుల కనుసైగల్లోనే ప్రభుత్వ భూములు స్వాహా అయినాయి అనడానికి ఎలాంటి సందేహం లేదు.

దానికి తోడు ప్రభుత్వ స్థలాలను పరిరక్షించవలసిన రెవిన్యూ అధికారులు లంచాలకు ఆశపడి చూసి చూడనట్లు వదిలివేయడం ఇక్కడ మామూలే ఎందుకంటే అధికారులకు డబ్బు మీద వ్యామోహం అందుకోసమే ఇటు జీతం అటు లంచాలు డబుల్ సంపాదనగా మారింది రెవెన్యూ అధికారుల తీరు. ఇక్కడ జరిగే కబ్జాలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించకుండా చోద్యం చూస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తారో లేక లంచాల ముసుగులో ప్రభుత్వ స్థలాలను అమ్మివేస్తారో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి.

## సీపీ ఆర్ ద్వారా ఓ నిండు ప్రాణం కాపాడిన డాక్టర్. రమేష్





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధి లోని ప్రేమనగర్లో తన స్నేహితుడిని కలిసేందుకు వచ్చిన ప్రతాప్ (29) ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో స్థానికులు హుటాహుటిన ప్రతాప్ ను అందుబాటులో ఉన్న ఆర్ఎంపీ , పీ.ఎమ్.పీ, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, డాక్టర్. ఏ.రమేష్ దగ్గరకు తీసుకువెళ్లారు. మరుక్షణమే డాక్టర్. ఏ.రమేష్. ఆలస్యం చేయకుండా త్వరితగతిన సీపీఆర్ చేశారు. అపస్మారకస్థితిలో ఉన్న ప్రతాప్ కాసేపటికి తేరుకున్నాడు. సీపీఆర్ ద్వారా ఓ నిండు ప్రాణం కాపాడినందుకు స్థానికులు డాక్టర్ రమేష్ ను అభినందించారు.

## పక్క రాష్ట్రంలోని రజనీకాంత్‌కు అర్థమైంది కానీ ఇక్కడి గజినీలకు అర్థం కాలేదు

- పదేళ్లలో వైద్య రంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేశామన్న హరీశ్ రావు
- వైద్యానికి ఈ ఏడాది రూ.12 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి
- ఏడాదిలో వరంగల్ హెల్త్ సిటీని ప్రారంభిస్తామన్న మంత్రి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్) :** గత పదేళ్ల కాలంలో వైద్య రంగంపై తమ ప్రభుత్వం రూ.73 వేల కోట్లు ఖర్చు చేసిందని మంత్రి హరీశ్ రావు శుక్రవారం శాసన సభలో తెలిపారు. వైద్యానికి ఈ ఏడాది రూ.12 వేల కోట్లు కేటాయించామన్నారు. కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రంగానికి రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను దేశం మొత్తం ప్రశంసిస్తుంటే ప్రతిపక్షాలకు మాత్రం కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందించగలుగుతున్నామని, గతంలో మాదిరిగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు తీవ్రంగా లేవన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్ల పారిశుద్ధ్యం మెరుగుపడినట్లు చెప్పారు. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానల పేరుతో ప్రాథమిక దశ నుండి వైద్యం అందిస్తున్నామన్నారు. నిమ్స్‌లో పడకలను 5 వేలకు పెంచుతామన్నారు. ఏడాదిలో వరంగల్ హెల్త్ సిటీని ప్రారంభిస్తామని చెప్పారు.

కాంగ్రెస్ హయాంలో ఒక్కటే నిమ్స్ ఉందని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో పక్క రాష్ట్రంలోని నటుడు రజనీకాంత్‌కు అర్థమైందని, కానీ ఇక్కడే ఉన్న గజినీలకు అర్థం కాలేదని మండిపడ్డారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదని ఆరోపించారు. ధాన్యం ఉత్పత్తి, డాక్టర్ల తయారీలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తమకు బియ్యం ఇవ్వాలని అడుగుతున్నాయన్నారు.

# ఉప్పల్ కాంగ్రెస్‌లో అంతా గందరగోళం

- ఎవరికి వారే యమునా తీరే
- పదవులు ఎక్కువ ఇస్తే గూండా ఇజం చేయాలా
- ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్లకు పదవులు రావా
- ఉప్పల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గా రాగిడి లక్ష్మారెడ్డి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా రేవంత్ రెడ్డి విజయం సాధించాక పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పిసిసి అధ్యక్షుడు అయ్యాక తన పదవిని కాపాడుకోవడానికి రేయింబవళ్లు కష్టపడుతున్నాడు తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిద్దాం అనే ఆలోచన కూడా లేకుండా రాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్ర ఉండాలని తనకంటూ ఒక బలగం ఉండాలని కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ తనవారికి అసెంబ్లీ టికెట్లు ఇప్పించుకోవాలన్నా తహతహతో ప్రజా సమస్యలను కూడా పట్టించుకోకుండా ఉండడంతో ప్రజలు మా ఎంపీ రేవంత్ రెడ్డి ఎక్కడున్నాడని పోస్టర్లు వేశారు. అంతే ఒక్కసారి షాక్ తిన్న రేవంత్ రెడ్డి హడావుడిగా ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో మొక్కుబడిగా పాదయాత్ర చేసి వెళ్లిపోయారు తప్ప ఉప్పల్, రామంతాపూర్, తదితర ప్రాంతాల్లో వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి సహాయక చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయాలలో మాత్రం గల్లి గల్లి తిరిగే రేవంత్ రెడ్డి సమస్యలలో ఉన్నప్పుడు మేము కనిపియ్యమ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాగిడి లక్ష్మారెడ్డి రేవంత్ రెడ్డి రాకతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే రజిత పరమేశ్వర్ రెడ్డి అనుచరులు ఆ ఫ్లెక్సీలను చింపడం రిపోర్టర్ల పై పోలీసులపై దాడి చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ పరమేశ్వర్ రెడ్డికి పార్టీ పదవులు కట్టబెట్టడం వల్ల తనకు ఎదురులేదని చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని తన అనుచరులతో దాడులు చేపిస్తూ రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ పార్టీలో గ్రూప్ రాజకీయాలను పెంచి పోషిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డబ్బులు తీసుకొని ఒకే ఇంట్లో ఇన్ని పదవుల ఇచ్చారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఉప్పల్ కార్పొరేటర్ గా తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి, మరొకరు ఏ బ్లాక్ అధ్యక్షుడు, తెలంగాణ ఎన్నికల కమిటీ ప్రచార కార్యవర్గ సభ్యులుగా నియమించారని కాంగ్రెస్ లో సీనియర్లకు ఎలాంటి పదవులు రాకుండా ఉప్పల్లో గ్రూప్ రాజకీయాలు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారా.? అని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉప్పల్ నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు ఏమాత్రము లేవని ఇప్పుడు చోట మోటా నాయకులు ఉప్పల్ నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలకును పెంచి పోషిస్తున్నారని ఎవరిని పడితే వారిని ఇష్టారాజ్యంగా తిడుతూ దాడులు చేస్తున్నారని ఇలాంటి సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో ఉప్పల్ నియోజకవర్గంలో లేదన్నారు. ఒకే పార్టీ నాయకులు ఒకరిని ఒకరు కొట్టుకోవడం అది కూడా ఫ్లెక్సీల కోసం సిగ్గుమాలిన చర్య అని సీనియర్లు మండిపడుతున్నారు. ఇప్పుడు పార్టీలో ఎవరికి వారు యమునా తీరుగా ఉండడంతో పార్టీ బలోపేతం కంటే పార్టీ పరువును తీస్తున్నారని ఎక్కడ కూడా సీనియర్లు కనిపించకపోవడంతో ఇప్పుడున్న నాయకులు వాళ్ళ వల్లే ఉప్పల్ లో కాంగ్రెస్ పార్టీ ఉందని గొప్పలు చెప్పుకుంటూ పార్టీ పరువు తీస్తున్నారని మొన్న జరిగిన దాడుల్లో కొంతమందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ అని ఇంత చేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఎందుకని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా ఉండి పార్టీ విజయానికి అందరూ సహకరించాలని ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపుకై అందరూ సహకరించాలని గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి అందరం ఒకటిగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు భావిస్తున్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి మధురా చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ పాదయాత్ర, బస్తీ నిద్ర, చేపట్టి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతూ తనకంటూ ప్రజల్లో బలాన్ని పెంచుకుంటూ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక ను గుర్తింపు ను తెచ్చుకొని పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తుంటే కొంతమంది రాజకీయంగా ఎదుర్కోలేక తన అనుచరులపై దాడులు నిర్వహించడం సరైనది కాదని పార్టీ సిద్ధాంతాలకు పార్టీ కట్టబెట్టిన బాధ్యతలను ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న భావనతో ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడని ఉప్పల్ అసెంబ్లీ టికెట్టు రాగిడి లక్ష్మారెడ్డి కే వస్తుందని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకొని అందరిని ఏకతాటిపైకి తెస్తుందా లేదా కొందరికి గ్రూప్ రాజకీయాలు చేయమని ప్రోత్సహిస్తుందా చూడాలి.

# పర్యావరణ పరిరక్షణకు తూట్లు

- ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్న కళాశాల ప్రిన్సిపాల్
- ఎవరైతే మాకేమిటి -ఏమైనా చేస్తాం
- ఇష్టారాజ్యంగా చెట్లు విక్రయం
- అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న కళాశాల సిబ్బంది





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్ష ణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పచ్చ తోరణం పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి,పచ్చదనాన్ని పెంపొందించండి ,మానవ మనుగడను కాపాడండి అనే నినాదాలు నినాదాలు చేస్తున్నారు.అవేమీ నాకు పట్టవు నా రూటే సెపరేట్ అనే విధంగా ప్రభుత్వ ఆశయాల కు తూట్లు పొడుస్తూ గూడూరు పట్టణంలోని ఎస్ కే అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో దశాబ్దాల కాలం నాటి ఏపుగా ఎదిగిన పచ్చని చెట్లను ప్రినపాల్ తక్కువ రేటుకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల్లో ఉన్న చెట్లు,ఇతరత్రా విక్రయించాలంటే అయా సంస్థ ల ఉన్నతాధికారుల సూచన మేరకు రెవెన్యూ శాఖ అనుమతి తీసుకుని విక్రయించాలనే నిబంధనకుంటాయి.వాటికి భిన్నంగా కళాశాల ప్రిన్సిపాల్ , ఆయన చుట్టూ ఉండే కోటరీ కనుసనల్లోనే ఇదంతా జరుగుతున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. చెట్లను నరికేసి, అక్రమంగా అమ్మేసి.. ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారన్న అభిప్రాయం కొందరు స్థానికుల్లో వ్యక్తమవుతోంది.వాతావరణం సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టి జగనన్న పచ్చతోరణం వనమహోత్సవం పేరుతో సాక్ష్యాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.మొక్కలు నాటే కార్యక్రమం ఓ యజ్ఞంలా చేపట్టాలని ముఖ్యమంత్రి జగన్ చెబుతుంటే చెట్ల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఆరాట పడుతుంటే కానీ తిరుపతి జిల్లా గూడూరులో మాత్రం కొందరు ఆ చెట్లను నరికివేసి సొమ్ములు చేసుకుంటున్నారు. దురదృష్టం ఏమిటంటే పచ్చని చెట్లను నరకరాదు అనే విధంగా విద్యను బోధించాల్సినటువంటి ఉపాధ్యాయులే దశాబ్దాల కాలం నాటి చెట్లను దగ్గరుండి నిట్టనిలువునా నరికివేస్తూ వేలకు వేలు రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకుంటూ తమ వృత్తికే కళంకం తీసుకొస్తున్నారనీ పలువురు విమర్శలు చేస్తున్నారు. గతంలో గూడూరు ఎస్.కే.ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నో ఏళ్ల క్రితం అక్కడ



చదువుకున్న పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. అవి పెరిగి నేడు మహావృక్షాలుగా మారాయి

నేడు కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు కళాశాల సిబ్బంది కళాశాల ఆవరణంలో ఉన్న చెట్లను నరికేసి ట్రాక్టర్‌లకు లోడ్ చేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు..ఈ విషయమై పలువురు స్థానిక ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో మేము చెప్పిందే వేదం, మేమే రాజు, మేమే మంత్రి ఎవరైతే మాకేంటి అనే ధోరణిలో వాల్టా చట్టాన్ని తుంగలో త్రొక్కుతూ అనుమతి లేకుండా చెట్లను నరికి అమ్ముకుంటున్న ఎస్.కే.ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన సదరు అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588